
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మేడ్చల్
బుధవారం 30 ఆగస్టు 2017 20



నిమజ్జన ఏర్పాట్లపై కలెక్టర్ ఆగ్రహం




- ఏదైనా జరిగితే ఇంటికే పంపిస్తా...
- మల్కాజిగిరిలో కలెక్టర్ ఎంవీరెడ్డి ఆకస్మిక పర్యటన
- నర్సింహారెడ్డినగర్‌లో ఇంటింటి ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన
- జడ్పీ స్కూల్‌లో అధికారులు, కార్పొరేటర్లతో బతుకమ్మ చీరల పంపిణీ పై సమీక్ష

7

ఇక స్వచ్ఛ పఖ్వాడ



సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిచేందుకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. 'స్వచ్ఛ పఖ్వాడ' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. సెప్టెంబరు 1 నుంచి 15 వరకు పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ కార్యక్రమాల ద్వారా 'పచ్చదనం - పరిశుభ్రత' పై అవగాహన కల్పించనున్నారు. జిల్లాలో మొత్తం 511 సర్కారీ బడులున్నాయి. వీటిలో సుమారు 83,320 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ మరుగుదొడ్ల వినియోగం, సబ్బుతో చేతులు శుభ్రపరచుకోవడం, పరిసరాల శుభ్రత తదితరాలపై అవగాహన కల్పిస్తారు.



- ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతకు అవగాహన
- సెప్టెంబర్ ఒకటి నుంచి 15వరకు పలు కార్యక్రమాలు
- ప్రణాళికను రూపొందించిన కేంద్ర ప్రభుత్వం
- సన్నాహాలు చేస్తున్న విద్యాశాఖ

7

ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

7 లో



వ్యాపారాల్లో మహిళలకు ప్రోత్సాహం

2

కారోబార్లకు గుర్తింపేదీ?

- ఏళ్లుగా పని చేస్తున్నా గుర్తింపు నిల్

10

పల్లె పదవులు

- రైతు సమన్వయ సమితుల ఏర్పాటు
- గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు
- 9660 మంది సభ్యుల ఎంపిక
- అధికార పక్షం ఆనందం
- మూడోవంతు మహిళలకు కేటాయింపు
- భగ్గుమంటున్న ప్రతిపక్షం



20

ఆంధ్రజ్యోతి/ఇంటర్వ్యూ

మహిళలకు వ్యాపారాల్లో ప్రోత్సాహం

● గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా పలు యూనిట్లు

● స్వయం సహాయక గ్రూపు సభ్యులకు అవగాహన

● డీఆర్డీవో డీపీఎం శీలం ప్రభాకర్, మేడ్చల్ జిల్లా



కీసర రూరల్ : మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులు చేయని మహిళలకు సైతం పలు వ్యాపారాల్లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏడో తరగతికి పైగా చదువుకున్న వారికి ఆర్థికంగా చేయూతనందించేందుకు డీఆర్డీఏ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా.. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల ద్వారా పలు వ్యాపారాలు చేసేందుకు వీలుగా శిక్షణను అందిస్తున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళల కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలపై జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శీలం ప్రభాకర్ 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మహిళల్లో ఆర్థిక చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తుంది. ఇందులో భాగంగా జిల్లాకలెక్టర్ ఎం.వి.రెడ్డి, డీఆర్డీవో కౌటిల్య ఆదేశాలతో జిల్లాలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు పలు వ్యాపారులపై అవగాహన కల్పిస్తున్నాం. మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు గానూ 2990 జీవనోపాధులను గుర్తించాం. 2017-18 సంవత్సరానికి గానూ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నాం. జిల్లాలో మొత్తం దాదాపు 2,433 ఎస్‌హెచ్‌జీలు ఉన్నాయి. వీటిలో 4,308మంది సభ్యులు ఉన్నారు. రూ.3.87 కోట్లు వరకు జీవోనోపాధులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలను అభివృద్ధి పరిచేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. ప్రతి సంఘానికి వారివారి అభిరుచుల మేరకు వ్యాపారం చేసేందుకు ఆర్థిక రుణాలు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎలాంటి వ్యాపారం చేస్తారన్న దానిపై వివరాలు సేకరిస్తున్నాం. కిరాణ దుకాణాలు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, తెలంగాణ వంటకాలు, జూట్ బ్యాగుల తయారీ, డిస్పోజబుల్ ప్లేట్స్ తయారీ తదితర కుటీర పరిశ్రమలు నెలకొల్పేందుకు రుణాలు మంజూరు చేస్తున్నాం. ఎస్‌హెచ్‌జీల ఆధ్వర్యంలో స్థాపిస్తున్న కొత్త యూనిట్ల మంజూరు చేయడంతో పాటు వారికి ఆయా వ్యాపారాల్లో అనుభవం ఉన్నవారి చేత తగిన శిక్షణను ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈసంఘాల ద్వారా ఉత్పత్తయ్యే ప్రతి వస్తువును కూడా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన పలు వస్తువులను తయారు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. అన్ని కార్యాలయాల అధికారులకు లేఖలు రాయనున్నాం. జిల్లాలో ఇప్పటివరకు అధికంగా ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాలవ్యాపారం, కుట్టుమిషన్లు, కిరాణా షాపులకే పరిమిత మయ్యారు. కొత్త యూనిట్ల మంజూరు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో, జిల్లాలోని స్వయం సంఘాల సభ్యులకు వ్యాపారాలపై అవగాహన కల్పించి, జీవనోపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

రైతులకు మేలు చేకూర్చే సహజ వ్యవసాయం

● పర్యావరణ పరిరక్షణ, నాణ్యమైన దిగుబడులు

● రైతులు దృష్టి సారించాలంటున్న నిపుణులు



సహజ వ్యవసాయంతో సాగు చేసిన క్యారెట్ పంట

చేవెళ్ల రూరల్ : రోజు రోజుకు వ్యవసాయంలో కలుగుతున్న పలు నష్టాలను దృష్టిలో ఉంచుకుని రైతులు సహజ వ్యవసాయం వైపు దృష్టి మరల్చాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు, నాణ్యమైన దిగుబడులను సాధించేందుకు ఇది తప్పనిసరని చెబుతున్నారు. 1935 సంవత్సరంలోనే జపాన్‌కి చెందిన మొకిచి బకాడ రసాయనాలు వాడే సాగుపద్ధతికి ప్రత్యామ్నాయంగా సహజ వ్యవసాయాన్ని ప్రతిపాదించారు. సురక్షితమైన ఆహారాన్ని పండించడమే సహజ వ్యవసాయ లక్షణం అయితే సహజ వ్యవసాయం సాగుపై రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజన్ ఆత్మ బీటీఎం ఆర్. లక్ష్మణ్‌రావు రైతులకు పలు సూచనలు చేశారు.

బీజామృతంతో విత్తనశుద్ధి..

కావలసిన పదార్థాలు: నీరు- 20 లీటర్లు, దేశీయ ఆవుపేడ- 10 కిలోలు, దేశీయ ఆవు మూత్రం-5 లీటర్లు, గుప్పెడు పొలంపై పొరలోని మట్టి సున్నం 50 గ్రాములు, ఈ పదార్థాలతో తయారు చేసే మిశ్రమాన్ని బీజామృతం అంటారు. బీజామృతంలో విత్తనాలను, నారును నాటడానికి ఉపయోగించే మొక్క భాగాలను ముంచి తీసి నాటుకోవచ్చు. పంట మొదటి దశలో భూమిలో నివసించే శిలీంధ్రాల నుంచి మొక్కలను బీజామృతం రక్షిస్తుంది.

పంటలపై జీవామృతం చల్లటం...

కావాల్సిన పదార్థాలు నీరు-200 లీటర్లు, దేశీ ఆవుపేడ -10 కిలోలు, దేశీయ ఆవు మూత్రం - 10 లీటర్లు. బెల్లం - 2 కిలోలు, పప్పుల పొడి-2 కిలోలు, పొలం నుంచి లేదా అడవి నుంచి తీసుకున్న చేతి నిండా మట్టి ఈ పదార్థాలతో తయారు చేసిన మిశ్రమం ఒక ఎకరంలో పంటపై పిచికారి చేయడానికి సరిపోతుంది. జీవామృతం పంటపై 15 రోజులకొకసారి పిచికారీ చేయాలి. జీవామృతం ఎలాంటి పోషక పదార్థం కాదు, భూమిలోని సూక్షజీవులను వృద్ధి చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది.

ఆవుపేడ, ఆవుమూత్రం, వేపాకులు, వేప విత్తనాలు, వెల్లుల్లి, పచ్చి మిరపకాయల పేస్ట్ వీటిని ఉపయోగించి రైతులు తామే శిలీంధ్ర నాశినులను, కీటక నాశినులను స్వయంగా తయారు చేసుకోవచ్చు. పురుగులు, తెగుళ్లు ఆశించక ముందుగాని, ఆశించిన తర్వాత గాని పిచికారీ చేసుకోవచ్చు.

సహజ వ్యవసాయంలో ముఖ్యాంశాలు..

● సహజ వ్యవసాయంతో కలుపు మందులు వాడరు.

● సహజ వ్యవసాయంలో భూమిని దున్నరు. యంత్రాలకు బదులుగా వాన పాములు, సూక్షజీవులు, చిన్నజీవులను వాడతారు.

● సాధారణంగా పంటలకిచ్చే నత్రజని, భాస్వరం, పొటాషియం, కాల్షియం వంటి రసాయన పోషకాల బదులు సహజ వనరులను పంటకు అందిస్తారు. చేపల ఎమినోయాసిడ్స్ నత్రజని, కోడి గుడ్డు పెంకులు కాల్షియాన్ని, పశువుల ఎముకలు భాస్వరాన్ని అందిస్తాయి. ఈ సహజ వనరులు చౌకే కాక సమర్థవంతంగా పనిచేస్తాయి.

● సహజ వ్యవసాయంలో వాతావరణ కాలుష్యం ఉండదు.

● సహజ వ్యవసాయంలో ముఖ్యమైన విషయం రైతులే తమకు కావాల్సిన వనరులను తయారు చేసుకుంటారు. ఎరువులు, భూమిలో సూక్ష్మజీవులను వృద్ధిపరిచే పదార్థాలు, కీటకనాశినులు, శిలీంధ్ర నాశినులను సహజ వనరులను ఉపయోగించుకుని తమంతట తామే తయారు చేసుకుంటారు.

రైతులకు అవగాహన కల్పించాలి



గ్రామాల్లో రైతులకు సహజ వ్యవసాయంపై అధికారులు అవగాహన కల్పించాలి. రసాయనిక ఎరువులు అధికంగా వేయడంతో రైతులకు ఆర్థిక భారం పెరుగుతుంది. ఇదివరకు సహజ వ్యవసాయం చేసినప్పటికీ రైతులు రసాయనిక ఎరువులు ఉపయోగించడంతో సహజ వ్యవసాయానికి విరామం పలికారు.

-గజేందర్‌గౌడ్, భారతీయ కిసాన్ సంఘ్ మార్కెటింగ్ విభాగం అధ్యక్షుడు

రైతులకు ఎంతో మేలు



సహజ వ్యవసాయం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు నాణ్యతతో కూడిన దిగుబడులను ఉత్పత్తి చేయవచ్చు. రైతులు సహజ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలి. ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

-లక్ష్మణ్‌రావు, చేవెళ్ల డివిజన్ ఆత్మ బీటీఎం

భక్తుల ఇలవేల్పు బాలాత్రిపురసుందరీదేవీ



యాచారం : రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో బాలాత్రిపురసుందరీదేవీ భక్తుల పాలిట ఇలవేల్పుగా ఉన్నారు. గ్రామంలో నిత్యం భక్తుల పూజలందుకుంటున్నారు. ఇక్కడ అమ్మవారికి మహిళలు ఉదయం వేళ ప్రత్యేక పూజలు చేస్తుంటారు. శ్రావణమాసంలో అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయాన్ని మాజీ సర్పంచ్ లచ్చి రెడ్డి గ్రామస్థుల సహకారంతో నిర్మించారు. ఆలయానికి సెంటు భూమి లేకున్నా అమ్మవారికి భక్తుల విరాళాలతో పూజలు చేస్తున్నారు. అమ్మ వారి ఆలయం పక్కనే వినాయకుడు, శివుడు వెలియడంతో నిత్యం ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంటుంది. వచ్చే కార్తీకమాసంలో 40 రోజుల పాటు ఆలయంలో రాత్రి 8 గంటల నుంచి 12 గంటల దాక భజనలు చేస్తారు. అమ్మవారికి పూజలు చేస్తే తమ కోరికలు తీరుతాయని గ్రామస్థులు చెప్పారు. తాతల కాలం నుంచి అమ్మవారిని సేవిస్తున్నారు. అమ్మవారి ఆలయాన్ని దేవాదాయ శాఖ దత్తత తీసుకొని ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సీపీఎస్ రద్దుకు 1న సామూహిక సెలవు

● జనార్దన్‌రెడ్డి, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

ఉద్యోగవర్గం



షాద్‌నగర్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలుపరుస్తున్న కంట్రిబ్యూషన్ పింఛన్ స్కీం (సీపీఎస్)ను రద్దుచేసి పాత పద్ధతిలోనే పింఛన్ ఇవ్వాలని సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాం. 2004 సెప్టెంబర్ నుంచి నియమించబడిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ భద్రతను ఇవ్వడం లేదు. మధ్యలో చనిపోతే ఎలాంటి ఆర్థిక సహాయం చేయడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం 12 లక్షల రూపాయలను మరణ పరిహారంగా ఇస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం కూడా మరణ పరిహారం ఇవ్వడమే కాకుండా పాత పద్ధతితోనే పింఛన్ విధానాన్ని కొనసాగించాలి. ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా చేపడుతున్న సామూహిక సెలవులు, నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు కూడా పాల్గొని మద్దతు ఇవ్వాలి.

కడుపునొప్పి భరించలేక

విద్యార్థిని ఆత్మహత్య



మృతురాలు అనీస్ సుల్తానా

ఘట్‌కేసర్: కడుపునొప్పి భరించలేక ఓ విద్యార్థిని ఉరేసుకుని ఆత్యహత్య చేసుకుంది. సిఐ ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన ఎండీ యాకూబ్ అలీ కుమార్తె ఎండీ అనీస్ సుల్తానా (17) నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతోంది. సోమవారం కళాశాలకు వెళ్లి ఇంటికి వచ్చిన అనీస్ సుల్తానా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ ఇంట్లోనే పడుకుంది. రాత్రి 10 గంటల సమయంలో అందరు నిద్రపోతున్న సమయంలో సుల్తానా తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని అత్యహత్యకు పాల్పడింది. విషయం గమనించిన కుటుంబ సభ్యులు సుల్తానాను కిందికి దించి హుటాహుటిన ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఆప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కీసర : కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అహ్మద్‌గూడ గ్రామం ఆర్‌జీకే కాలనీకి చెందిన కె.భానుప్రకాష్(26) వడ్రంగి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా ఇటీవల భానుప్రకాష్ అతని భార్య గొడవపడటంతో తీవ్ర మనస్తాపానికి గురై సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందిచగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి భాను ప్రకాష్ సోదరుడు హిమవత్ కూమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సురేందర్ గౌడ్ తెలిపారు.

రోడ్డును మూసి

ఇబ్బందులు కలిగిస్తున్న వ్యక్తులపై కేసు

ఘట్‌కేసర్: రోడ్డును మూసివేసి ఇబ్బందులు కలిగిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ ప్రకాష్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పోలీసుస్టేషన్ పరిధిలోని చౌదరిగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 863 బై ఉ లో ఈశయ్య అనే వ్యక్తి ప్లాట్‌నెంబర్ 31 కొనుగోలు చేసి ఇళ్లు నిర్మిస్తున్నాడు. ఈ విషయమై పి. బాల్‌రెడ్డి, పి శ్రీకాంత్‌రెడ్డి దారిని మూసివేసి ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇదేమి అని అడిగితే బూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడుతుండటంతో ఈశయ్య పోలీసులకు ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ప్రేమించమని యువతిని వేధిస్తున్న యువకుడిపై కేసు

ఘట్‌కేసర్: ప్రేమించమని యువతిని వేధిస్తున్న యువకునిపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలోని చౌదరిగూడ, వెంకటాద్రి టౌన్‌షిప్‌లో ఉండే విద్యార్థిని (20) మండలంలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగు కళాశాలలో బీటెక్ చదువుతోంది. అదే కళాశాలకు చెందిన జె. వినోద్ అనే విద్యార్థి తనను ప్రేమించాలని ఓ విద్యార్థిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ విషయాన్ని గతంలోనే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా వినోద్ కుటుంబ సభ్యులను పిలిపించి మందలించడంతో పాటు తిరిగి ఎలాంటి తప్పిదాలకు పాల్పడనని లిఖిత పూర్వక హామీ ఇచ్చాడు. అయినప్పటికి తిరిగి వేధింపులను చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

హైటెన్షన్ స్తంభం ఎక్కిన వ్యక్తి అరెస్టు

కూకట్‌పల్లి: కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా హైటెన్షన్ స్తంభం ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్‌చల్ చేసిన ఓ వ్యక్తిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఎల్లమ్మబండకు చెందిన సత్తయ్య(44) కూలి పని చేస్తుంటాడు. ఇతను మద్యంకు బానిస కావడంతో భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి తీవ్ర మనస్తాపానికి చెంది తరచూ విద్యుత్ స్తంభాలు, సెల్‌టవర్స్ ఎక్కడం చేస్తుంటాడు. ఈక్రమంలోనే సోమవారం రాత్రి కూడా మద్యం తాగి కూకట్‌పల్లి ఉషాముళ్లపూడి రోడ్డులోని హైటెన్షన్ స్తంభం ఎక్కి హల్‌చల్ చేశాడు. రెండు గంటలపాటు స్తంభంపై ఉండి కిందకు దూకుతానంటూ బెదిరించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సత్తయ్యను చాకచక్యంగా కిందకు దించారు. ఈమేరకు అతనిపై కేసు నమోదు చేసి మంగళవారం కోర్టుకు తరలించారు. సత్తయ్య కుటుంబ వివాదాల కారణంగా ఇప్పటికే 5 స్లారు టవర్ ఎక్కి చనిపోతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఎస్సై నారాయణసింగ్ తెలిపారు.

అనుమానంతో భార్యకు వైద్య పరీక్షలు చేయించిన భర్త రిమాండ్

ఘట్‌కేసర్: అనుమానంతో కట్టుకున్న భార్యకు వైద్య పరీక్షలు చేయించడంతో పాటు సున్నితమైన భాగాలలో గాయపరిచిన భర్త భూక్యా రవిపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. సిఐ ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా వర్దన్నపేట, రాందహాన్ తండాకు చెందిన భూక్యా రవికి తొర్రూర్‌కు చెందిన ప్రియంకతో 2008లో వివాహం జరిగింది. ఒక్క సంవత్సరం పాటు సాఫీగా సాగిన సంసారంలో రవి భార్యను నిత్యం అనుమానిస్తూ వేధింపులకు గురిచేసే వాడు. రవికి గేయిల్‌ఇండియాలో ఉద్యోగం రావడంతో కుటుంబాన్ని ఘట్‌కేసర్ మండలంలోని అన్నోజిగూడ గ్రామానికి మకాం మర్చాడు.

ఇక్కడా భార్యపై తరుచూ వేధింపులకు పాల్పడుతుండటంతో ప్రియాంక పోలీసులను ఆశ్రయించింది. ఈ విషయమై పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి సర్దిచెప్పినా రవిలో మార్పు రాకపోగా భార్యను మరింత అనుమానిస్తూ వేధింపులకు గురిచేయడంతో పాటు గరిటెతో భార్య సున్నితమైన శరీర భాగాలలో గాయపరిచాడు. దీంతో విసిగివేసారిన ప్రియాంక తన ఇద్దరు పిల్లలతో పాటు కనిపించకుండా పోయింది. దీంతో ప్రియాంక తండ్రి పోలీసులను ఆశ్రయించాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు ప్రియాంక బంధువుల వద్ద ఉన్న విషయాన్ని తెలుసుకొని పోలీసు స్టేషన్‌కు తీసుకోచ్చారు. ఈ విషయమై విచారించగా రవి ఆకృత్యాలను వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రవిపై గృహహింస, 324, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌చేశారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

ఘట్‌కేసర్: అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఘట్‌కేసర్ ఎక్సైజ్ సిఐ మల్లయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కీసర మండలం అహ్మద్‌గూడలో గంజాయి విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో దాడి చేయగా సావన్‌కార్ అనిల్‌కుమార్ (43) గంజాయి ప్యాకెట్లు అమ్ముతు పట్టుపడ్డాడు. అతని వద్ద 140 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. అలాగే దూల్‌పేట్‌లోని మంగళ్‌హాట్‌కు చెందిన రోహన్‌సింగ్ (21) అరెస్టు చేసి అతని వద్ద నుంచి 2 కిలోల 205 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రోహన్‌సింగ్ 5 వేల రూపాయలు వెచ్చించి కిలో గంజాయిని కొనుగోలు చేసి దానిని 8 వేలకు విక్రయిస్తుంటాడని తెలిపారు. ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ వేణుకుమార్, సిబ్బంది దినకర్, రూపేష్, వినయ్, వందన మూర్తి తదితరులు పాల్గొన్నారు.



నిందితుల్ని అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు



రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-25, బెండకాయ-23, పచ్చిమిర్చి-23, కాకరకాయ- 18, బీరకాయ-18, క్యాబేజి-17, బీన్స్-33, క్యారెట్-41, కాలిఫ్లవర్-18, దొండకాయ-25, చిక్కుడు-43, గోకరకాయ-23, బీట్‌రూట్-23, కాప్సికం-31, ఆలుగడ్డ-15, కీరా-13, దోసకాయ-15, సొరకాయ-13, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-25, ముల్లంగి-9.



దివ్యాంగులకు జీహెచ్ఎంసీ బాసట

- రుణాలు పొందేవారికి 50 సబ్సిడీ
- అల్వాల్‌లో 45 దివ్యాంగుల గ్రూపులు

అల్వాల్ : సమాజంలో చాలా మంది జన్యు లోపమో లేక ఇతర లోపాల కారణంగా అంగ వికలాంగులు జన్మిస్తారు. అలాంటి వారు ఎంతో మానసిక క్షోభను అనుభవిస్తారు. వారిని చూసిన తల్లిదండ్రులు బాధను దిగమింగుకుంటూ తమ చిన్నారులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తుంటారు. దివ్యాంగులను దేవుడి బిడ్డలుగా భావిస్తారు. కొందరు అవిటితనంతో పనులు చేయలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారికి ప్రభుత్వం ప్రతినెల రూ.1500 ఆసరా ఫించన్ ఇస్తున్నప్పటికీ అవి వారికి సరిపోవడం లేదు. ఇలాంటి వారిని జీహెచ్ఎంసీ ప్రోత్సహించేందుకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యూసీడీ) విభాగంలో వికలాంగుల కార్య సంకల్పం (వికాసం) పేరిట ఓ ప్రత్యేక సెల్ నిర్వహిస్తోంది. దివ్యాంగులు గ్రూపులుగా ఏర్పడి స్వయం శక్తితో ఎదిగేందుకు బ్యాంకర్ల సహాయంతో రుణాలను ఇపిపంచడంతో పాటు వారికి దివ్యాంగ గుర్తింపు కార్డులను అందజేస్తోంది. వీటి ద్వారా వారికి బహుళ ప్రయోజనాలు కలుగుతున్నాయి. ఇప్పటికీ చాలా మంది అవగాహన లేక జీహెచ్ఎంసీ వికాసంలో సభ్యులుగా చేరలేక పోయారు. అలాంటి దివ్యాంగులందరూ జీహెచ్ఎంసీ వికాసంలో దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని యూసీడీ విభాగం అధికారులు సూచిస్తున్నారు.

గ్రూపులుగా ఇలా ఏర్పడొచ్చు...

దివ్యాంగులు వారి వారి బస్తీలు, కాలనీల్లో ఐదు గురితో ఒక గ్రూపుగా ఏర్పడాలి. ఇందులోని సభ్యులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి సదరన్ సర్టిఫికేట్‌ను పొందాల్సి ఉంటుంది. దివ్యాంగులు మొత్తం 7 రకాలుగా ఉన్నారు. అందులో శారీరక వికలాంగులు, మాట, వినికిడి లోపం గల వారు, చూపు లోపం ఉన్న వారు, మానసిక వికలాంగులు, మానసిక రుగ్మతతో బాధపడుతున్న వారు, కుష్టు వ్యాధినయమైన వారు, మల్టిపుల్ డిజేబుల్డ్ వికలాంగులుగా వీరిని విభజించారు. ఇందులో శారీరక వికలాంగులతో పాటు మల్టిపుల్ డిజేబుల్డ్‌తో బాధపడుతున్న వారు ప్రభుత్వం ఆస్పత్రులైన గాంధీ, ఉస్మానియా, కింగ్ కోఠి, ఆసుపత్రుల్లో సదరన్ సర్టిఫికేట్లు తీసుకోవాల్సి ఉంటుంది. మూగ, చెవుడుతో బాధపడుతున్న దివ్యాంగులు కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రి నుంచి కంటి చూపుతో బాధపడుతున్న దివ్యాంగులు సరోజిని దేవి కంటి ఆసుపత్రి నుంచి, మానసిక వికలాంగులు, మానసిక ఆసుపత్రి నుంచి సదరన్ సర్టిఫికేట్లు పొందాలి. వీరందరూ స్త్రీ, పురుష తారతమ్యాలు లేకుండా ఐదుగురు కలిసి గ్రూపుగా ఏర్పడి వికాసం రిసోర్స్ పర్సన్‌లను జీహెచ్ఎంసీ యూసీడీ విభాగంలో కలపాలి. వారి సహాయంతో నిర్ణీత బ్యాంకుల్లో గ్రూపు ఖాతాలను తెరిచిన అనంతరం 6 నెలల పాటు ప్రతి ఒక్కరు 100 రూపాయల చొప్పున బ్యాంకులో జమ చేయాలి. 7వ నెల నుంచి వీరు రుణాలు పొందేందుకు అర్హులవుతారు. మొదటగా 50 వేల రూపాయల రుణాన్ని ఇచ్చిన అనంతరం దానిని సక్రమంగా చెల్లిస్తే రెండోసారి లక్ష రూపాయల వరకు, అనంతరం గ్రూపు సభ్యుల ప్రవర్తన, రుణం తాలూకు వాయిదాలు చెల్లించే విధానం, సీనియారిటీని బట్టి వారికి 10 లక్షల రూపాయల వరకు రుణాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అల్వాల్ సర్కిల్ పరిధిలో 45 గ్రూపులు ఉన్నాయి. వారందరికీ ఇప్పటి వరకు 15.50 లక్షల రూపాయల నిధులను బ్యాంకుల నుండి రుణాలను అందించారు. వ్యక్తిగత లోన్‌లను కూడా లక్ష నుంచి ఐదు లక్షల వరకు అందించారు.



అల్వాల్ సర్కిల్ కార్యాలయం

నైపుణ్య శిక్షణ..

దివ్యాంగులకు జీహెచ్ఎంసీ అందజేసే గుర్తింపు కార్డుతో వారికి ఆర్టీసీ బస్‌పాస్‌ల ద్వారా నగరంలో పూర్తి ఉచితంగా, జిల్లాల్లో 50 శాతం రాయితీతో ప్రయాణించే అవకాశం కల్పిస్తోంది. దీంతో పాటు రైల్వే శాఖ దేశంలో ఎక్కడికి వెళ్లినా, కేవలం 25 శాతం రుసుం మాత్రమే తీసుకుని దివ్యాంగులు ప్రయాణించే అవకాశం కల్పిస్తోంది. వీరితో పాటు మరో ఎస్కార్ట్ వ్యక్తి కూడా ఉచితంగా రైల్వేలో ప్రయాణించవచ్చు. జీహెచ్ఎంసీ, సార్థక్ సికింద్రాబాద్‌లోని ఎడ్యుకేషన్ ఫౌండేషన్‌తో కలిసి దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలపై ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందిస్తోంది. మూడు నెలల పాటు జరిగే ఈ శిక్షణలో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, స్పోకెన్ ఇంగ్లీష్, ఉద్యోగ నైపుణ్యం, టైపింగ్, ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధంగా శిక్షణ ఇప్పించి పూర్తయిన వారికి సంస్థలతో మాట్లాడి ఉద్యోగాకాశాలను ఇప్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఎంతో మంది దివ్యాంగులు ఈ విధంగా ఉద్యోగాలు పొందారు. దీంతో పాటు వికలాంగుల సర్టిఫికేట్లతో ప్రస్తుతం ప్రభుత్వ సంస్థల ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. వికలాంగుల కార్పొరేషన్ నుంచి రుణాలు పొందే వారికి 50 శాతం సబ్సిడీని వికలాంగుల కార్పొరేషన్ అందజేస్తోంది.

'విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహించాలి'


తహసీల్దార్ సరళకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అల్వాల్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాంతారావు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జగదీష్, బీజేపీ సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్, శ్రీశైలంల ఆధ్వర్యంలో మంగళవారం అల్వాల్ తహసీల్దార్ సరళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగుర వేస్తామని హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. బీజేపీ పార్టీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని గత కొన్ని పర్యాయాలుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించకోకపోవడం దారుణమన్నారు. అధికారికంగా నిర్వహించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేయాలని తహసీల్దార్‌కు వారు సూచించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో దండుగుల వెంకటేష్, అనిల్‌సింగ్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు ఉన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


నరేంద్రమోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

అల్వాల్: ప్రధాని నరేంద్రమోదీ ఓబీసీ కమీషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాంతారావు అన్నారు. మంగళవారం ఓల్డ్ అల్వాల్ చౌరస్తాలో నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మేడ్చల్ జిల్లా ఓబీసీ, బీసీ మోర్చా కన్వీనర్లు నటరాజ్‌గౌడ్, వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, రాజసింహారెడ్డి, రాములు, నర్సింగరావు, పర్వతాలు, శ్రీనివాస్, మల్లికార్జున్ యాదవ్, సంతోష్‌గౌడ్, శ్రీశైలం, బాబుగౌడ్, గణేష్, అనిల్ రాజ్, సత్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆధునిక భూగర్భ డ్రైనేజీతో వరద నివారణ'


శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ పుష్పలతారెడ్డి

నేరేడ్‌మెట్ : వినాయక నగర్ డివిజన్‌లో పెరిగిన జనాభాకు అనుగుణంగా ఆధునిక భూగర్భ డ్రైనేజి ఏర్పాటుతో వరద నివారణను అరికట్టవచ్చని స్థానిక కార్పోరేటర్ బద్దం పుష్పలతారెడ్డి అన్నారు. మంగళవారం వినాయక నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ వెస్ట్ కాకతీయనగర్‌లో 12 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజి అభివృద్ధి పనులను ఆమె ముఖ్యఅతిదిగా ప్రారభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. మునిసిపల్ వారి సహకారంతో ముంపు ప్రాంతాలలో సమస్యలను నివారించడానికి తగిన చర్యలు తీసుకొన్నామని ఆమె చెప్పారు. ఓపెన్ నాలాలు, డ్రైనేజీలు వరద నీటితో ఉధృతంగా ప్రవహించే సమయంలో అటువైపు ఎవరు వెళ్లరాదన్నారు. డివిజన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అందరి సహకారంతో ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పరుశురాంరెడ్డి, నాయకులు, వార్డు సభ్యులు ఎకె మురుగేష్, కృష్ణస్వామి, ప్రసాదురావు, జగన్‌రావు, నాగేష్, ప్రదీప్, ప్రమోదు, శ్రీదేవి, ప్రభాకర్‌రెడ్డి, అరుణ, రజిత, అరుందతి, సురేష్, నర్సింగ్ పాల్గోన్నారు.

జవహర్‌నగర్‌లో ఉచిత వైద్యశిబిరం

యాప్రాల్ : ఉచిత వైద్యశిభిరాలను పేదలు వినియోగించుకోవాలని జవహర్‌నగర్ గ్రామ సర్పంచ్ మల్లేష్ అన్నారు. మంగళవారం నిగ్వా, జెర్రి ఫౌండేషన్ల ఆద్వర్యంలో జవహార్‌నగర్‌లోని బిజెఆర్ నగర్ తులసి హైస్కూల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు తరచూ ఆరోగ్య పరీక్షలును స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తే మేము సహకరిస్తామన్నారు. ఈ శిబిరంలో కంటి, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంఫిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు మంజుల, శంకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


మందులను పంపిణీ చేస్తున్న సర్పంచ్

పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి : కార్పొరేటర్

మౌలాలి : మౌలాలి డివిజన్‌లో వర్షాకాలం నేపథ్యంలో పలు సమస్యలపై దృష్టి సారించి అధికారులతో సమన్వయంతో వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ ముంతాజ్‌ఫాతీమా అమినుద్దిన్ పేర్కోన్నారు. మంగళవారం డివిజన్‌లోని తన నివాసంలో ఇంజనీరింగ్, జలమండలి, శానిటేషన్ అధికారులు, వార్డు సభ్యులతో కార్పోరేటర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. డివిజన్‌లో వర్షానికి వెంకటేశ్వరనగర్, ద్వారకమయినగర్, దిన్‌దయాళ్‌నగర్ , భరత్‌నగర్ కాలనీలలో సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సువర్ణ, ఎఈ సృజన, జలమండలి మేనేజర్ శ్రీనివాస్, షానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, వార్డు కమిటి సభ్యులు మోహన్‌గౌడ్, శంకర్, మసూద్ , గాయత్రి, వినోద యాదవ్, విద్యారాణి, టీఆర్ఎస్ నాయకులు ఆసర్ల శ్రీకాంత్, జోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'ఓల్డ్ అల్వాల్‌లో రోడ్లు మరమ్మతులు చేయాలి'

అల్వాల్: ఓ ల్డ్ అల్వాల్‌లోని పలు కాలనీల్లో మంగళవారం లోక్ సత్తా గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ పర్యటించారు. చాలా వరకు రోడ్లు వర్షం కారణంగా అధ్వాన్నంగా మారాయని, దీంతో చాలా మంది పాదాచారులు, వాహనదారులు గాయాలపాలవుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి అధ్వాన్నమైన రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఆనంద్‌రావునగర్, జానకినగర్, వాసవినగర్‌కు వెళ్లే కాలనీ వాసులు నరకయాతనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మల్కాజిగిరి : జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు మంగళవారం ప్రారంబించారు. తాళ్లబస్తీలో రూ 12 లక్షలతో, ప్రశాంత్‌నగర్‌లో రూ 10 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ఆయనకో ఆప్షన్ సభ్యురాలు జ్యోతిగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేంకుమార్, నరేష్‌కుమార్, నవీన్‌యాదవ్, ఉపేందర్, భిక్షపతి, సత్యనారాయణ, సంతోష్, నాగకుమారి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

యుటిలైజేషన్ సర్టిఫికెట్లు అందజేయాలి

వికారాబాద్ రూరల్: మూడేళ్లకు సంబంధించిన బీసీ, ఈబీసీ విద్యార్థుల పోస్ట్‌మాట్రిక్ స్కాలర్‌షిప్, ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ యుటిలైజేషన్ సర్టిఫికెట్లను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. 2014-15, 2015-16, 2016-17 విద్యా సంవత్సరాలకు సంబంధించిన యూసీలను www.epass.cgg.gov.in లో అప్‌లోడ్ చేసిన తరువాత వాటి హార్డ్ కాపీలను కళాశాల ప్రిన్సిపాల్ కవరింగ్ లెటర్‌తో కార్యాలయంలో అందించాలని ఆమె సూచించారు. యుటిలైజేషన్ సర్టిఫికేట్లు సమర్పించపోతే ఆయా కళాశాలలకు సంబంధించి 2016-17 విద్యా సంవత్సరం ఫ్రెష్ విద్యార్థుల ఎంటీఎఫ్, ఆర్‌టీఎఫ్ నిధులను నిలిపివేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అదే విధంగా వికారాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్లు 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ హార్డ్ కాపీలను సెప్టెంబర్ 7వ తేదీలోగా అందించాలని ఆమె సూచించారు. విద్యార్థుల ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు పెండింగ్‌లో ఉన్నట్లయితే ఆధార్‌కార్డు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి పాస్ బుక్ జిరాక్స్ కాపీలను తమ కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు.

రూర్బన్ పనులు వేగంగా పూర్తి చేయాలి

వికారాబాద్ అర్బన్ : రూర్బన్ పథకం కింద చేపట్టే పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో రూర్బన్ పథకం అమలుతీరుపైన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో చేపట్టే పనులను వేగవంతం చేయాలని సూచించారు. రూర్బన్ పథకం కింద చేపట్టిన ఆసుపత్రి నిర్మాణం, పునరుద్ధరణ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం కింద చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె స్వచ్ఛంద సంస్థలకు సూచించారు. అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించిన మరమ్మతులు, నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఆమె పంచాయతీరాజ్ ఈఈని ఆదేశించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో సబ్ సెంటర్ల పనులు, సంబంధిత గ్రామాల్లో పాఠశాలల పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలని ఆమె అన్నారు. గ్రామాల్లోని లింకు రోడ్లను కూడా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని, ఈ పనుల్లో షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జాన్సన్, డీసీఎస్‌వో పద్మజ, పంచాయతీరాజ్ ఈఈ మనోహర్‌రావు, మైన్స్ ఏడీ జాకబ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుబ్బారావు, డీఎంహెచ్‌వో జ్యోత్స్న పాల్గొన్నారు.

OFFICE OF THE EXECUTIVE ENGINEER, TSMSIDC DIVISION RANGA REDDY
T.S. MEDICAL SERVICES & INFRASTRUCTURE DEV. CORPORATION
In the premises of DM&HO Campus, Shivarampally, Rajendranagar, R.R.Dist-052, Ph:040-24013367

Short Tender Notice No: 13/EE/TSMSIDC/RR DIVN/e-procurement/2017-18/ Dated: 29.08.2017 (2nd call).

Tenders are invited through e-procurement platform for the works **"Standardization of Labour rooms at (1). PHC Hafizpet - Rs. 4.60 lakhs (2). PHC Moinabad - Rs. 6.20 lakhs (3) PHC Narsingi - Rs. 5.00 lakhs in Ranga Reddy District.**
The other details can be seen at website : **www.eprocurement.gov.in**

Sd/- EXECUTIVE ENGINEER

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited,Kharkana Branch, is dealing with financing business in the course fo business Smt. J.Nagamma, W/o. J.Srinu, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e., **All that the house in Survey No.256/ఆ admeasuring 107.5 Sq.yards, or 89.87 Sq.mtrs, Situated at Sampanbole, Jagganguda, Shameerpet Revenue Mandal, Medchal-Malkajgiri Dist, and Bounded as follows: NORTH:** Open place of K.Renuka, **SOUTH:** Open Place of Srinivas Reddy, **EAST:** 18' Wide Road, **WEST:** 15' Wide Road towards security for the loan availed by her, If any person or persons having any claim, right title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

S.SRINIVAS RAO,
A.SUPRIYA ADVOCATES
Uppal, Hyderabad

PUBLIC NOTICE

The General public hereby informed that **(1) Sri B.RAMULU S/o B.YENKA GOUD (2) Sri S.LAXMINARAYANA S/o S.RAJA GOUD** R/o Dabeerpur Village, Telangana State., has approached the Basheerbagh Branch, Shriram City Union Finance Ltd to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person's having any objection, right, claim, title. interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing No.1-82/A, in Survey No.783, admeasuring Ac.0-10 gts, (In that constructed Two Storied Building, admeasuring 222.44 Sq.yds, or 185.96 Sq.mtrs) Situated at Dabeerpur Village, Medchal Mandal and bounded by NORTH: Agriculture Land of P.Balaiah, SOUTH: Agriculture Land of Vendor, EAST: Agriculture Land of Shaik Salay & WEST: Agriculture Land of Vendor.

Sd/- P. SRINIVASA RAO, ADVOCATE
Uppal, Hyderabad.
Ph: **9346666438**

ఘనంగా గణనాథుల నిమజ్జనం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) జిల్లాలో వివిధ ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది.. అయిదు రోజులుగా భక్తుల పూజలందుకున్న గణనాథులు మంగళవారం గంగమ్మ తల్లి ఒడికి చేరారు. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజక వర్గాల్లో ఆయా పట్టణాలు, గ్రామాల్లో ప్రతిష్ఠించిన 750 వరకు వినాయక విగ్రహాలను సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. తాండూరులో వినాయక నిమజ్జనం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. మంటపాల నుంచి ఊరేగింపుగా బయలుదేరిన గణనాథులకు దారి పొడవునా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు గణనాథుని ఎదుట ప్రదర్శించిన కోలాటాలు, నృత్యాలు, భక్తి పరవశంతో పాడిన పాటలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. తాండూరులో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. వినాయక విగ్రహాలతో కొనసాగిన శోభాయాత్ర కోకట్ కాగ్నా నది వరకు కొనసాగింది. కాగ్నా నదిలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తాండూరులో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా పోలీసు యంత్రాంగమంతా అక్కడే తిష్టవేసింది. జిల్లా ఎస్పీ అన్నపూర్ణ స్వయంగా రంగంలోకి దిగి నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మా చిత్రంలో మీకు నటించే అవకాశం

●శ్రీకాంత్, అలీ చిత్రాలకు దర్శకత్వం వహించిన పార్థసారథి పర్యవేక్షణలో శ్రీ ఉషోదయ క్రియేషన్స్‌పై భారీ వ్యయంతో నిర్మిస్తున్న క్రైమ్, హార్రర్, యూత్‌ఫుల్ మూవీ Sep 19 నుండి రెగ్యులర్ షూటింగ్ కొత్తవారికి నటించే అవకాశం HYD ఫోన్:9951653503, వాట్సాప్: 8143198619 AJH-11939

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007. కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

ICICI బ్యాంక్ లిమిటెడ్

బంగారం వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి తమచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. రుణవసతి క్రింద తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణ గ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **సెప్టెంబర్ 08, 2017**న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ఒక వేళ ఈ వేలములో అత్యధిక మొత్తము పొందినచో సదరు మొత్తం సంబంధిత రుణగ్రహీతకు వాపస్ చేయబడును మరియు వేలం తరువాత మొత్తము తక్కువైనచో తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ద్వారా రుణగ్రహీత నుండి మిగులు మొత్తము వసూలు చేయబడును. ముందస్తు సమాచారం లేకుండా వేలము నుండి దిగువ ఖాతాలలో దేనినైనా తొలగించు అధికారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది. తదుపరి ఎట్టి ముందస్తు నోటీసు ఇవ్వకనే వేలము తేదీని మార్పు హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు : ఆర్మూర్	
069505002827	స్వరూప నక్క
069505005695	దేవతాలె సంజయ్ కుమార్
069505004874	ఈలుగు నర్సయ్య
069505005629	వెన్నా నవీన్
069505006906	బార రాములు
069505006923	అళ్ళ రాము
069505006967	అశోక్ కుమార్ మిశ్రా
శాఖ పేరు : బోధన్	
376905000243	రమేష్ సోలంకి
376905000179	రామిరెడ్డి రమేష్ రెడ్డి
376905000196	అరికేల శ్రీనివాస్
376905000222	షేక్ తాజముల్ హుస్సేన్
376905000224	వేముల గంగరాజు
శాఖ పేరు : ఘట్‌కేసర్	
179305002853	చింతకింది మల్లేష్ యాదవ్
179305002832	విజయ్ కుమార్ భోగ
179305002848	బొండ రాజేశ్వరి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
179305002855	సిరుడి జ్ఞానేశ్వర్
శాఖ పేరు : హైదరాబాద్ హబ్సిగూడ	
006905007860, 006905007861	సావిత్రి నారాయణ్
శాఖ పేరు : హైదరాబాద్-ఎల్.బి.నగర్	
131405001315	డి సందీప్ రెడ్డి
131405001303	కైతి అనిత
శాఖ పేరు : హైదరాబాద్-శేరిలింగంపల్లి	
131705001163	శివాని గడిపాటి
131705001166, 131705001173, 131705001174	ధర్మేష్ కుమార్ కొత్తూరి
శాఖ పేరు : హైదరాబాద్-కామారెడ్డి	
069605005894	శైలు కొత్తూర్
069605007851	సంజీవులు పల్లూరి
069605007960	వెంకటేశం బోయిల
069605007963	సురుకాంతి రాజేశ్వర్ రెడ్డి
069605009823	ఒడ్డెగుండ్ల లక్ష్మి
069605009736	రూపావత్ చందు
069605009785	బొమ్మ దినేష్
069605009803	వేముల పరశురాములు

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
069605009831	గైని పోసవ్వ
069605009893	మాలోత్ సూర్య
శాఖ పేరు: కూకట్‌పల్లి కెపిహెచ్‌బి 6వ ఫేజ్	
249105000670	జివి రామా మోహన్‌రావు
249105000744	జానేశ్ రామ్జీ
శాఖ పేరు: కూకట్‌పల్లి-వివేకానందనగర్	
180605000142	పెద్దేటి సాయిబాలా
శాఖ పేరు: నిజామాబాద్	
653105005455	విశాంత్ రెడ్డి యు
శాఖ పేరు: తాండూరు	
379805000246	సయ్యద్ అక్బర్
379805000198	మర్రి నర్సింహులు
379805000244	రాజ్ కుమార్ మాల
379805000250	కవిత ఎస్
379805000262	మర్రి చిన్న నర్సింహులు
379805000261	దాసరి మహేశ్వరమ్మ
379805000269	లక్ష్మి బాయి
శాఖ పేరు: ఉప్పల్‌కలాన్	
132005000806	మల్లిఖార్జున దేవులపల్లి

సెప్టెంబర్ 08, 2017న, మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య **http://gold.samil.in** ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. తదుపరి సమాచారం, నియమ నిబంధనలు, వేలంలో పాల్గొనుటకు నమోదుపొందుట కొరకు ఆసక్తిగల కొనుగోలుదార్లు వెబ్‌సైట్/లు కు లాగాన్‌చేయవచ్చును లేదా వేలం పోర్టల్/లు లేదా బ్యాంక్‌ను సంప్రదించవచ్చును. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే అవే నియమ నిబంధనలపై తరువాతి రోజులలో కొనసాగుతుంది అని గమనించగలరు, ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలూ వారి చట్టబద్ధ వారసులకు వర్తించును.

తేది: 29.08.2017
ప్రదేశం: నిజామాబాద్, రంగారెడ్డి

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్

అధీకృత అధికారి వివరాలు :
పేరు : శ్రీ B. సుధాకర్
E-మెయిల్ ID: bethanabhotla.sudhakar@sbi.co.in
మొబైల్ నం: 9704719072
ల్యాండ్‌లైన్ నం (ఆఫీస్): 040-23251992

చిరునామా :
5వ అంతస్తు, వెనుక బ్లాక్,
HMWSSB కాంపౌండ్, D.No.6-2-915,
ఖైరతాబాద్, హైదరాబాద్-500 004.
E-మెయిల్ ID: sbi.04106@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు వార్డ్ చేసిన స్థిరాస్తుల అమ్మకం

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదికన" పై బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన కేసులలోని చార్జి చేయబడిన ఆస్తులకు ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 క్రింద) నిర్వహించబడునని యావన్మందికీ తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు : **M/s. శ్రీకర పేరంటరల్స్ ప్రైవేట్ లిమిటెడ్,**
4-113-1, కనకదుర్గ దేవస్థానం వీధి, ఆతుకూరు, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521286.
F-1, సుభద్ర టవర్స్, దొంకరోడ్, పటమట, విజయవాడ-520008 **(A/c నం.లు 30032799818, 33269367334, 33268834266, 33750876091)**
హామీదారుల పేర్లు : **1) శ్రీ G. నాగమాణిక్యాల రావు తండ్రి స్వర్గీయ వీరాంజనేయులు,** F-1, సుభద్ర టవర్స్, D.No.70-2-19, దొంకరోడ్, పటమట, విజయవాడ-520010, **2) శ్రీమతి గొర్ల శ్రీదేవి భర్త మాణిక్యాల రావు,** F-1, సుభద్ర టవర్స్, D.No.70-2-19, దొంకరోడ్, పటమట, విజయవాడ-520010, **3) శ్రీమతి G. సీతామహాలక్ష్మి భర్త శ్రీ వెంకట కొండయ్య,** D.No.1-135, బస్టాండ్ ఎదురుగా, కొత్తపేట, తెనాలి-520028. **4) శ్రీ ప్రేమ్ రాజ్ రాయపూడి తండ్రి జేసుపాదం,** ఫ్లాట్ నం.301, మజోనిత ప్యారడైజ్, ప్లాట్ నం.66, దత్తాత్రేయ కాలనీ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-520028. **5) శ్రీ G. వెంకట శ్యామ మురళీ కృష్ణ తండ్రి వెంకట కొండయ్య,** D.No.54-15-9/1, ప్లాట్ నం.32, వెంకటేశ్వర నగర్, 2వ క్రాస్ రోడ్, రింగ్ రోడ్, విజయవాడ-520008. **6) స్వర్గీయ గొర్ల వీరాంజనేయులు తండ్రి స్వర్గీయ గొర్ల మాణిక్యం న్యాయవారసులు, a) శ్రీ G. నాగమాణిక్యాల రావు తండ్రి స్వర్గీయ వీరాంజనేయులు,** F-1, సుభద్ర టవర్స్, D.No.70-2-19, దొంకరోడ్, పటమట, విజయవాడ-52010. **b) శ్రీమతి గొర్ల మంగమ్మ భర్త స్వర్గీయ గొర్ల వీరాంజనేయులు,** F-1, సుభద్ర టవర్స్, D.No.70-2-19, దొంకరోడ్, పటమట, విజయవాడ-520010. **c) శ్రీ గొర్ల శ్రీనివాసరావు తండ్రి స్వర్గీయ గొర్ల వీరాంజనేయులు,** F-1, సుభద్ర టవర్స్, D.No.70-2-19, దొంకరోడ్, పటమట, విజయవాడ-520010. **d) శ్రీ గొర్ల సాయిబాబు తండ్రి స్వర్గీయ గొర్ల వీరాంజనేయులు,** F-1, సుభద్ర టవర్స్, D.No.70-2-19, దొంకరోడ్, పటమట, విజయవాడ-520010. (**క్ర.నం.6 (స్వర్గీయ) వీరాంజనేయులు న్యాయవారసులు**)

ఆస్తిని విక్రయించి రాబట్టుకోవలసిన బకాయి మొత్తాలు : **30.04.2015 నాటికి రూ.11,22,73,941.59/-** (రూపాయలు పదకొండు కోట్ల ఇరవై రెండు లక్షల డెబ్బై మూడు వేల తొమ్మిది వందల నలభై ఒక్కటి మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే) + **01.11.2015** నుండి వర్తింపుతో దానిపై వడ్డీ. వేలం కొనుగోలుదారు నుండి సదరు మొత్తం స్వీకరణ తర్వాత రుణ మొత్తం నిమిత్తం 15.12.2016న రూ.82,00,000/-కు మరియు 18.01.2017న రూ.52,00,000/- + రూ.39,00,000/- (మొత్తం రూపాయలు ఒక కోటి డెబ్బై మూడు లక్షలు మాత్రమే)కు ఆస్తుల అమ్మకం ప్రొసీడ్స్‌ను బ్యాంక్ సముచితరీతిలో వినియోగించింది.

NPA తేది: **02.01.2012** డిమాండ్ ప్రకటన తేది : **31.10.2015**

స్థిరాస్తుల షెడ్యూలు

ఐటం నం.1 విక్రయ డీడ్ నం.1467/2013 తేది: 14.03.2013
శ్రీ గొర్ల నాగమాణిక్యాలరావుకు చెందిన మేడ్చల్ మండలం, రావల్‌కోల్ గ్రామం & గ్రామ పంచాయతీ, అయ్యప్ప టౌన్‌షిప్ (ఫేజ్-II) వద్ద గల 535 చ.గజాల విస్తీర్ణంతో ప్లాట్ నం.211, సర్వే నం.741లో ఖాళీ ప్లాట్ యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.212, దక్షిణం: ప్లాట్ నం.210, తూర్పు: 40 అ.వెడల్పు రోడ్, పడమర: పొరుగువారి భూమి.

రిజర్వు ధర : **రూ.17,00,000/-**; బయానా :రూ.1,70,000/-; వేలం సమయం: మ.12.00 గం.ల నుండి మ.1.00 గం. వరకు.

ఐటం నం.2 విక్రయ డీడ్ నం.1466/2013 తేది: 14.03.2013
శ్రీ గొర్ల నాగమాణిక్యాలరావుకు చెందిన మేడ్చల్ మండలం, రావల్‌కోల్ గ్రామం & గ్రామ పంచాయతీ, అయ్యప్ప టౌన్‌షిప్ (ఫేజ్-II) వద్ద గల 273.75 చ.గజాల విస్తీర్ణంతో ప్లాట్ నం.218, సర్వే నం.741లో ఖాళీ ప్లాట్ యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.219, దక్షిణం: ప్లాట్ నం.217, తూర్పు: 40 అ.వెడల్పు రోడ్, పడమర: పొరుగువారి భూమి.

రిజర్వు ధర : **రూ.8,00,000/-**; బయానా :రూ.80,000/-; వేలం సమయం: మ.1.00 గం.ల నుండి మ.2.00 గం. వరకు.

ఇ-వేలం తేది: **25.09.2017**	ఆస్తుల తనిఖీ : ఉ.11.00 నుండి సా.5.00 గం. వరకు ఏదేని పని రోజున
బయానాతో బిడ్ కొరకు దరఖాస్తు దాఖలుకు ఆఖరి తేది : 22.09.2017న సా.5.00 గం. వరకు	
బయానా చెల్లింపు	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM శాఖ, సికింద్రాబాద్, శాఖ కోడ్-4106, IFSC కోడ్- SBIN0004106తో A/c నం. 32669084199 జమకు "SBI, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ, సికింద్రాబాద్" పేరున EFT/NEFT/RTGS బదిలీ ద్వారా డిపాజిట్.
బిడ్ పెంపుదల మొత్తం	రూ.25,000.00 (రూపాయలు ఇరవై ఐదు వేల మాత్రమే) (అమ్మకం పూర్తయ్యేంత వరకు ప్రతిదానికి ఐదు నిమిషాల ఆటో టైమ్ ఎక్స్‌టెన్షన్‌తో)

ఇ-వేలం నియమ నిబంధనలు దిగువ విధంగా ఉన్నవి :

1) "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదికన" పై ఇ-వేలం 'ఆన్‌లైన్' ద్వారా నిర్వహించబడును. బ్యాంకు యొక్క ఆమోదిత సేవా ప్రొవైడరు M/s. e-Procurement Technologies Ltd (ETL) ద్వారా వెబ్ పోర్టల్ "sbi.auctiontiger.net" వద్ద వేలం నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారము, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ, నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్లు (a) https://sbi.auctiontiger.net, (b) https://tenders.gov.in, (c) https://www.sbi.co.inలలో లభించును.
2) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మరియు సమాచారము మేరకు ఆస్తులపై ఎట్టి తాకట్టు రుణభారములూ లేవు. అయినప్పటికీ తమ బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తులను ప్రభావితంచేయు క్లెయిములు/ హక్కులు/ బకాయిలు మరియు వేలము వేయబడుచున్న ఆస్తుల టైటిల్, తాకట్టు రుణభారములకు సంబంధించిన తమ వ్యక్తిగత విచారణలను కాగోరు బిడ్డర్లు తామే న్యాయముగా చేపట్టవలెను. బ్యాంకు తరఫున ఏ విధమైన బాధ్యత లేదా ప్రాతినిధ్యములను ఇ-వేలం ప్రకటన తీర్మానించజాలదు మరియు తీర్మానించగలదని భావించరాదు. బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతము ఉన్న, అన్ని భవిష్య తాకట్టు రుణభారములతో ఆస్తులు విక్రయించబడుచున్నవి. ఏదేని మూడవ పార్టీ క్లెయిములు/ హక్కులు/ బకాయిలకు అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ ఏవిధంగాను బాధ్యులు కాజాలరు.
3) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నిర్దేశించిన నియమ/ నిబంధనలకు లోబడి అమ్మకము జరుగును.
4) ఆస్తులు రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడవు. అత్యధిక బిడ్డరు వేలం రోజున లేదా మరునటి రోజు దాటకుండా బయానాతో కలుపుకుని అమ్మకం ధరలో 25%ని వెంటనే మరియు 15 రోజులలోగా మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయాలి.
5) అవసరమైనచో, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం నియమ నిబంధనలలో దేనినైనా మార్చుటకు మరియు ఏ కారణం తెలుపకనే ఇ-వేలంను నిలిపివేయు/వాయిదా వేయు/రద్దు చేయు లేదా ఏదేని బిడ్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కును అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
6) అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించిన తదుపరి వివరాలకు లేదా ఏదేని స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 5వ అంతస్తు, వెనుక బ్లాక్, HMWSSB కాంపౌండ్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004, ఫోన్ నం. 040-23251921పై సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ వారి ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్, M/s. తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ రికవరీ ఏజెన్సీ, హైదరాబాద్ వారిని కూడా టెలిఫోన్ నం.040-24062345, సెల్ నం.లు. 9951243449, 9347544200లపై సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, సంప్రదించు నం. 079-40230825/826/827/816 నుండి 824, email ID: rikin@auctiontiger.net మరియు email ID: support@auctiontiger.net. శ్రీ భాస్కర్ (హైదరాబాద్), మొబైల్ నం. 8341410158, email ID: bhaskar@auctiontiger.netని ఇ-వేలం విధానంపై ఏదేని సమాచారం కొరకు సంప్రదించవచ్చును.

గమనిక : ఇ-వేలము తేదీకి ముందుగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనిచో పైన తెలుపబడిన తేదీన ఆస్తుల ఇ-వేలపు అమ్మకం నిర్వహించబడునని సదరు రుణము యొక్క రుణగ్రహీత/హామీదారులకు కూడా ఇది ప్రకటన.

తేది : 29.08.2017
ప్రదేశము : హైదరాబాద్

అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

మేడ్చల్ పెద్ద చెరువు, సుతారిగూడ చెరువుల వద్ద మంగళవారం తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండీవో దేవ సహాయం, కమిషనర్ రాంరెడ్డి, సీఐ వెంకట్‌రెడ్డి తదితరులు నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.

- మేడ్చల్



గిరిజన సభను విజయవంతం చేయాలి

ధన్‌రాజ్‌నాయక్



మేడ్చల్ : లంబాడ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రేపు జరిగే గిరిజన సభను విజయవంతం చేయాలని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దన్‌రాజ్‌నాయక్ మంగళవారం కోరారు. రేపు పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగే సభకు మండలంలోని గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

నకిలీ బ్యాంక్ ఉద్యోగి అరెస్ట్

పేట్‌బషీరాబాద్ : నకిలీ ఎస్‌బీఐ ఉద్యోగిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పేట్‌బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం... ఎన్‌సీఎల్ నార్త్ కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ కుమారుడు విజయ్‌చందర్ దేశ్‌పాండే బ్యాంకు రికవరీ అఫీసర్ నంటూ తక్కువ ధరకే ఇన్నోవా వాహనాన్ని ఇప్పిస్తానని చెప్పాడు. బొల్లారంకు చెందిన శివుడికి ఇన్నోవా వాహనాన్ని అతడు విక్రయించాడు. వాహన పత్రాలను అడగడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇన్నోవా అసలు యజమాని రమేష్ తెలుసుకొని బొల్లారంకు వచ్చి ఇన్నోవా వాహనం తమదని చెప్పగా ఈనెల 11వ తేదీన పేట్‌బషీరాబాద్ పోలీసులకు శివుడు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు విజయ్‌చందర్ దేశ్‌పాండేను అదుపులోకి తీసుకుని విచారించగా ఓఎల్‌క్స్‌లో ఎవరికి వాహనం అవసరమో కనుగొని వారిని ఫోన్ ద్వారా సంప్రదించి మాయ మాటలు చెప్పి మోసం చేసేవాడు. ఇతడిపై గతంలో హన్మకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. అతనిని అరెస్ట్ చేసిన పేట్‌బషీరాబాద్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

టిప్పర్ ఢీకొని భార్య మృతి

భర్తకు తీవ్ర గాయాలు

దుండిగల్ : టిప్పర్ ఢీకొని భార్య మృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. కూకట్‌పల్లి ప్రాంతంలోని ఎల్లమ్మబండకు చెం దిన సాజీదా బేగం(40), భర్త ముక్తర్ కలిసి పని మీద మల్లంపేట మీదుగా ఇస్నాపూర్‌కు మంగళవారం ఉదయం 10 గంటలకు బైక్‌పై వెళుతున్నారు. మల్లంపేట్ గ్రామ బస్టాండ్ సమీపంలో టిప్పర్(27 యూ 2358) వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో సాజీదాబేగం అక్కడికక్కడే మృతి చెందింది. భర్త ముక్తర్ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారి వద్ద ఉన్న ఫోన్ నెంబర్‌ల ఆధారంగా కుటుంబసభ్యులకు, దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుమారుడు ఎండీ.సమీర్ ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమాజ సేవను సామాజిక బాధ్యతగా గుర్తించాలి

బేయర్ కంపెనీ దక్షిణాసియా ప్రతినిధి రిచర్డ్ ఎవాల్డ్ వాండర్ మార్వె

మేడ్చల్ : సమాజ సేవను సామాజిక బాధ్యతగా గుర్తించాలని బేయర్ కంపెనీ దక్షిణాసియా ప్రతినిధి రిచర్డ్ ఎవాల్డ్ వాండర్ మార్వె అన్నారు. మంగళవారం డబిల్‌పూర్ అనుబంధ గ్రామమైన లింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బేయర్ కంపెనీ ఆధ్వర్యంలో రూ. 7 లక్షలతో ఏర్పాటు చేసిన గార్డెన్, అధునాతన సాంకేతికతతో నిర్మించిన ఆర్వో నీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజమల్లారెడ్డి, గ్రామస్థులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని సేవలకన్నా సమాజ సేవ అత్యున్నతమైనదన్నారు. సామాజిక బాధ్యతతో సీఎస్‌ఆర్‌లో భాగంగా మారుమూల గ్రామాల్లో వసతుల కల్పనకు కృషిచేయడం ఆనందంగా ఉందన్నారు. సంస్థ తరపున కోనాయపల్లి, సోమారం గ్రామాల్లో పంచాయతీల సహకారంతో వందశాతం మరుగుదొడ్లు నిర్మించామని చెప్పారు. 12 గ్రామాలను దత్తత తీసుకుని చేపడుతున్న సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళతామని పేర్కొన్నారు. గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణను ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం గ్రామా ల్లో 10వ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజమల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నందున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్, సంస్థ ప్రతినిధులు సుశీల్‌కుమార్ కౌశిక్, సాయికేత్, రేణిత, తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండీవో దేవసహాయం, టీఆర్‌ఎస్ మం డల ప్రధానకార్యదర్శి వి.భాగ్యారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కండ్లకోయ సర్పంచ్ కందాడి నరేందర్‌రెడ్డి, అశోక్, ముత్యాలుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బేయర్ కంపెనీ ప్రతినిధి, సర్పంచ్ తదితరులు

తూప్రాన్‌కు బస్సుల సంఖ్య పెంచాలని కోరుతూ

మేడ్చల్ బస్‌డిపో ఎదుట విద్యార్థుల ధర్నా

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ నుంచి తూప్రాన్‌కు బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మేడ్చల్ డిపో ఎదుట విద్యార్థులు ధర్నాకు దిగారు. మేడ్చల్ పట్టణ ప్రాంతం కావడంతో కార్మికులు, చిరువ్యాపారులు, విద్యార్థులు నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారనీ, దీనిని దృష్టిలో పెట్టుకుని బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ విద్యార్థులు ర్యాలీ, ధర్నా చేపట్టారు. మేడ్చల్ ఐటీఐ నుంచి విద్యార్థులు డిపో వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. సాయంత్రం 5 గంటల సమయంలో ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నందున అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు డిపోకు చేరుకుని ఆందోళన చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నర్సింహ, మాట్లాడుతూ మేడ్చల్ బస్ డిపో మేనేజర్ బాధ్యతారహితంగా మాట్లాడటం సరికాదన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సద్దాం, సాయిచరణ్, జంపయ్య, ప్రశాంత్, సాయినాథ్, బంటు భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నాలా ఫెన్సింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలి

ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్ : నాలా ఫెన్సింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని వెంకటేశ్వర్‌నగర్, గణేష్‌నగర్, పాపయ్య యాదవ్‌నగర్, నాలా చుట్టూ రూ. 10 లక్షలతో చేపట్టనున్న ఫెన్సింగ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని పనులను తొందరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం గౌరిష్, వార్డు కమిటీ సభ్యులు సత్తిరెడ్డి, నర్సింహ, మల్లేశం, నసీర్, జాకీర్, పాల్గొన్నారు.



ఫెన్సింగ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



వినాయకుని ఊరేగింపులో యువకులు

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో మంగళవారం వినాయక నిమజ్జనాన్ని యువకులు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నుంచి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చనలు, అభిషేకాలు జరిపించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భాజాభజంత్రీలతో స్వామి వారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పెద్ద చెరువులో గంగమ్మ తల్లి వద్దకు చేరుకుని నిమజ్జనం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు



అత్వెల్లిలో ఏర్పాటు చేసిన వినాయకుడు

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ నగరపంచాయతీ అత్వెల్లిలో నక్షత్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద పూజలను కన్నులపండువగా నిర్వహిస్తున్నారు. 9వ సారి ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు కార్తీక్‌చారి, నిఖిల్‌చారి, దేవగౌడ్, కర్నా, శేరు, సాయిచరణ్, అఖిల్, రాజశేఖర్, చిన్నా, ఈశ్వర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన...

మేడ్చల్ : మేడ్చల్ పట్టణం స్టేషన్ కాలనీలో 20 రోజులుగా నీరు రావడం లేదని తెలుపుతూ మంగళవారం కాలనీకి చెందిన పలువురు మహిళలు ఖాళీ బిందెలతో నిరసనను తెలిపారు. 20 రోజులుగా కాలనీలో నీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నట్లు మహిళలు వాపోయారు. బోరు చెడిపోవడంతో పట్టించుకునేవారే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు నీటి సరఫరా చేయాలని కాలనీ మహిళలు కోరుతున్నారు.



ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న మహిళలు

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాలంటే... అబ్దుల్ సలామ్, సీవో 9985410938
అడ్వర్టైజ్‌మెంట్స్ (ప్రకటనల) కొరకు ఎం. రామకృష్ణ 9985410906
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తేవాలనుకుంటున్నారా! రవి కిరణ్ 9985433381

'ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

కీసర రూరల్ : ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేస్తున్నారని తెలిపారు. అందుకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం ఈ తెగల విద్యార్థులకు 5నుండి 8వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రూ.1000 అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చూడాలని సూచించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అధికారులతో సమన్వయం చేసుకుని విద్యార్థులకు లబ్ధి చేకూరేలా మండల విద్యాధికారులు, ప్రధానోపాద్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఉషారాణి మట్లాడుతూ హరితహారంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు పాఠశాలల్లో మొక్కలు నాటి, జియోట్యాగింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ శాఖ అధికారి యూసుఫ్‌అలీ, ఎస్టీ వెల్ఫేర్ శాఖ అధికారి ఛత్రునాయక్, వివిధ మండలా ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రగ్స్ భూతాన్ని పెకిలించండి: అకున్ సబర్వాల్


మాట్లాడుతున్న అకున్‌సబర్వాల్

దుండిగల్ : సమాజం నుంచి డ్రగ్స్ భూతాన్ని పెకిలించి వేయాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నగర శివారు దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో యాంటీ డ్రగ్స్ పై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన అకున్ సబర్వాల్ మాట్లాడుతూ విద్యార్తులు డ్రగ్స్ అనే పదానికే దూరంగా ఉండాలన్నారు. ఒక సారి రుచి చూద్దామనే ఉత్సాహంతో ప్రారంభించి డ్రగ్స్‌కు బానిసలుగా మారుతారని అందుకే దానిని దరిదాపుల్లోకి రానియ్యకుడదని దాని వలన కలిగే నష్టాలను వారికి వివరించారు. డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే వెంటనే డ్రగ్స్ నిర్మూలన అధికారులకు తల్లిదండ్రులకు, కళాశాల ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశంలోనే ఉన్నడు లేని విధంగా పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడిందని వారికి బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మర్రిలక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి, బ్రిస్టో సంస్థ నుండి మానస, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీపతి, ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులు, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

నేడు రైతు సమన్వయ కమిటీ సమావేశం

కీసర రూరల్ : నేడు సమన్వయ కమిటీల ఏర్పాటుపై కలెక్టరేట్‌లో సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై చర్చించనున్నారు. కమిటీలో ఉండే సభ్యులు రైతులు, పట్టాదారులై ఉండాలి. జిల్లాలో 110 రెవెన్యూ గ్రామాలు కలవు. గ్రామ స్థాయి కమిటీలకు తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి కమిటీలో 5మంది మహిళలతో కలిపి, 15 మంది సభ్యులు ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

యువత క్రీడల్లో రాణించాలి: జిల్లా క్రీడాధికారి

కీసర రూరల్ : విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణించాలని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని 'బి' బ్లాక్‌లో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. కబడ్డీ క్రీడాకారులు సిహెచ్.రవీందర్, జయపాల్ రెడ్డి, త్రోబాల్ క్రీడాకారులు ఎం. అవినాష్, ఉమ, వాలీబాల్ క్రీడాకారుడు చందు, క్రికెట్‌లో నందిత, ఖోఖోలో మహేష్, వినోద్‌కుమార్‌లను సన్మానించారు. ఈసందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడల్లో పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. క్రీడల్లో విజయాలు సాధించి క్రీడాకారులకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఓ శ్రీనివాసరావు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి యూసుఫ్‌అలీ, బీసీ వెల్ఫేర్ అధికారి కేశూరాం, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను సన్మానిస్తున్న ఉపేందర్‌రెడ్డి

ఇక 'స్వచ్ఛ పఖ్వాడ'



(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)సర్కారు బడుల్లో చదువుతోన్న విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిచేందుకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. పాఠశాలల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కేంద్రం 'స్వచ్ఛత పఖ్వాడ' అనే కార్యక్రమాన్ని రూపొందించింది. గతంలో కేంద్ర ప్రభుత్వం పారిశుధ్యం, పచ్చదనం గల పాఠశాలలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలను అందించింది. స్వచ్ఛ భారత్-స్వచ్ఛ విద్యాలయం కార్యక్రమంలో భాగంగా కేంద్రం సహకారంతో ప్రతీ పాఠశాలల్లో బాల బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లను నిర్మించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంది. పాఠశాలల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఉపయోగంలో లేని మరుగుదొడ్లకు మరమ్మత్తులను చేపట్టింది. తాజాగా స్వచ్ఛతా పఖ్వాడ అనే కార్యక్రమంతో పాఠశాలల్లో పలుకార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు కేంద్ర మానవవనరుల మంత్రిత్య శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి కార్యక్రమాల జాబితాను పంపింది. దేశవ్యాప్తంగా అన్నిపాఠశాలల్లో స్వచ్ఛతపై విద్యార్థుల్లో చైతన్యం తేవాలని సూచించింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు విద్యార్థుల్లో చైతన్యం తేనున్నారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పాఠశాలల్లో కార్యక్రమాలు చేపట్టాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మేడ్చల్- మల్కాజ్‌గిరిజిల్లాలో మొత్తం 511 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు 83,320మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో 381 ప్రాథమిక పాఠశాలల్లో 38,221మంది విద్యార్థులు, 27ప్రాథమికొన్నత పాఠశాలల్లో 4563మంది,103 ఉన్నత పాఠశాలలో 40,536 మంది విద్యార్థుల వరకు ఉన్నారు. స్వచ్ఛత పఖ్వాడను విజయవంతం చేసేందుకు గానే జిల్లా విద్యాశాఖ అధికారులు ఎంఈఓలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల జాబితాను సంబంధిత అధికారులను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సురక్షిత, పరిశుభ్రతా అలవాట్లు పెంచడం, వారిలో ప్రవర్తనా మార్పు తెచ్చేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల్లో నీరు, మరుగుదొడ్లు, సబ్బుతో చేతులు కడుక్కోవడం, ఉపయోగం-నిర్వహణ, విద్యార్థుల ప్రవర్తనలో మార్పు, సామర్థ్యాల నిర్మాణం వంటి వాటిని ఉపాధ్యాయులు పరిశీలించి, వారిలో మార్పులు తేనున్నారు. పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేసేందుకు గానూ ప్రత్యేకంగా పోర్టల్ రూపొందించింది. సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో షాగూన్ పోర్టల్‌లోఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు, తదతర వాటిని పొందుపరుచనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది.

కార్యక్రమాల వివరాలు ఇలా..

సెప్టెంబర్ ఒకటో తేదీనా 'స్వచ్ఛతా శపథ్' స్వచ్ఛత ఫఖ్వాడ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ ఒకటోతేదీనా విద్యార్థుల చేత స్వచ్ఛతపై శపథం చేయించనున్నారు. పాఠశాలల్లో, వ్యక్తిగతంగా, పరిసరా ప్రాంతాల్లో పరిశుభ్రత పాటిస్తామని ప్రమాణం చేయించాలి. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొననున్నారు.

స్వచ్ఛతా పఖ్వాడ విజయవంతం చేసేందుకు ప్రణాళిక: డీఈవో ఉషారాణి

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛతా పఖ్వాడ విజయవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. అన్నిపాఠశాలల మేనేజ్‌మెంట్ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించి, మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

ఈ మేరకు ఎంఈఓ, గెజిటెట్ ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించాం. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం.

2న స్వచ్ఛత అవగాహన దినం..

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసీ)ఆధ్వర్యంలో పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించారు. పాఠశాలల్లో పరిశుభ్రతపై విద్యార్థులను ప్రొత్సహించేందుకు చర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతపై చిన్నారుల్లో సమావేశాలు నిర్వహించడంతో పాటు తరగతుల్లో స్వచ్ఛతపై క్విజ్ పోటీలు నిర్వహించాలి. పాఠశాలల్లో పారిశుద్ధ్యంపై ఉపాధ్యాయులు పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచాలి. ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలి. పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు రూపొందించాలి.

7న చేతులు పరిశుభ్రతా దినం

విద్యార్థులంతా భోజనం చేసే ముందు చేతులను పరిశుభ్రతంగా కడుక్కునేలా అవగాహన కల్పించాలి. ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

8న పర్సునల్ హైజీన్ డే...

పరిశుభ్రత పాటించడంలో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు గానూ ఆడియో విజ్వువల్ ప్రొగ్రామ్‌ను నిర్వహించాలి. పారిశుద్ధ్యంపై రాసిన పుస్తకాలను విద్యార్థులకు అందించాలి. ఆరోగ్యంగా ఉండేలా పలు సూచనలు చేయాలి.

9న పరిశుభ్రత గదులపై అవగాహన దినం...

విద్యార్థులు పరిశుభ్రత గదులు(టాయిలెట్స్) వినియోగంపై వివరించాలి. ప్రత్యేకంగా పాఠశాలల యాజమాన్యాలు టాయిలెట్స్ ఉపయోగించే విధానంపై అవగాహన కల్పించాలి. నీటి వృథా, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఉద్యానవనం వంటిపై వాటిని చైతన్యం తేవాలి.

10న కమ్యూనిటీ అవగాహన దినం..

పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్‌పై పరిసర ప్రాంతాల్లో అవగాహన కల్పించాలి. ర్యాలీలు నిర్వహించి, స్వచ్ఛత, పరిశుభ్రంపై నినాదాలు చేయాలి.

14న లెటర్ రాత దినం...

పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్ల వినియోగంపై సర్పంచులు, పాఠశాలల యాజమాన్య కమిటీల ఆధ్వర్యంలో లేఖలు రాయించాలి. విద్యార్థుల రాసిన లేఖలు డాక్యుమెంట్ చేయాలి. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించాలి. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన పార్లమెంట్‌సభ్యులను ఆహ్వానించాలి. 15న రాష్ట్రస్థాయిలో విద్యాశాఖ మంత్రి, ఉన్నతాధికారులతో ఈ కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించనున్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై కలెక్టర్ ఆగ్రహం

- మల్కాజిగిరిలో కలెక్టర్ ఎంవీరెడ్డి ఆకస్మిక పర్యటన
- నిమజ్జనంలో అపశృతులు జరిగితే ఇంటికే
- అధికారులకు కలెక్టర్ హెచ్చరిక

మల్కాజిగిరి : నిమజ్జన ఏర్పాట్లలో ఏదైన అపశృతి జరిగితే మీదే బాధ్యత, అన్ని శాఖలు బాధ్యతాయుతంగా పనిచేయండి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడండి. ఏదైనా జరిగితే అందుకు బాధ్యత అధికారులదే.. భాద్యతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎవరైనా ఇంటికి వెళ్ళాల్సిందే అంటూ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి అధికారులను క్లాస్ తీసుకున్నారు. మంగళవారం మల్కాజిగిరిలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా వినాయక నిమజ్జనం నిర్వహించే సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. క్రేన్ ఆపరేటర్‌తో స్వయంగా మాట్లాడారు. భక్తుల కోసం మంచినీటి ఏర్పాట్లను సైతం చేయడం లేదని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తేగా అందుకు కలెక్టర్ సీరియస్ అయ్యారు. అధికారులకు సౌకర్యాల కల్పన చేతకాకపోతే దాతల సహకారం తీసుకోండి అంతే కానీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దంటూ హెచ్చరించారు. తప్పకుండా మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అదే విధంగా హెల్త్ అధికారులు ఉదయం నుంచి ఇక్కడ పనిచేసే బదులు భక్తులు వచ్చే సమయాల్లో వారికి వైద్య సేవలు అందించాలని సూచించారు

నర్సింహారెడ్డి నగర్‌లో ఇంటింటి ఓటరు సర్వే

ఇదిలా ఉండగా మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని నర్సింహ్మారెడ్డి నగర్‌లో ఆకస్మికంగా కలెక్టర్ ఎంవీరెడ్డి ఓ ఇంట్లోకి వెళ్లాడు. అక్కడ జిహెచ్ఎంసీ ఓటరు విభాగం అధికారులు వచ్చారా. ఓటరు లిస్టును పరిశీలించారా. అంటే బీఎల్ఓ తన ట్యాబ్‌లో ఆ ఇంటికి సంభందించిన ఓటరు సమాచారాన్ని పూర్తి చేశాడా లేదా అనే వివరాలు తెలుసుకున్నారు. వందకు వంద శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకే ఈ ఇంటింటి ఓటరు సర్వేను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇక నుంచి పక్కాగా ఓటరు నమోదు, సవరణ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

రేషన్ కార్డు ఆధారంగా బతుకమ్మ చీరల పంపిణీ..

కాగా ఇకపై బుతకమ్మ పండుగ కు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం బతుకమ్మ పండుగకు ముందుగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రభుత్వం తరపున బతుకమ్మ చీరలు పంపణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు గాను ఆయన జిల్లా పరిషత్ పాఠశాలలో ఆయా శాఖల అధికారులు, స్థానిక కార్పొరేటర్లతో సమీక్ష నిర్వహించారు. సివిల్ సప్లై అధికారులు, ఎమ్మార్వో, ఆర్డీవో, ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలు ఎంతమంది ఉన్నారు. వీరందరికి ఒకే చోట కాకుండా వారివారికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేయాలని అక్కడే వారికి చీరల పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులు, అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ మదుసూదన్ రెడ్డి, తహసిల్దార్ అశ్వాక్, ఏఎస్ఓ ప్రేంకుమార్, జిహెచ్ఎంసీ మల్కాజిగిరి డీసీ వేణుగోపాల్, సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత, కార్పొరేటర్లు ఎన్. జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వీ.రెడ్డి

విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

● 1800 కోట్ల రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి
● చదువులకు దూరమవుతున్న విద్యార్థులు
● విద్యారంగ సమస్యలపై ఆందోళనకు సిద్ధమవుతున్నాం
● ఏబీవీపీ జాతీయ కార్యదర్శి కడియం రాజు


మాట్లాడుతున్న రాజు

యాచారం: ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని, ఏబీవీపీ జాతీయ కార్యదర్శి కడియం రాజు ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. మంగళవారం యాచారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆందోళన చెందారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యం వారు బోధకులకు అప్పులు చేసి వేతనాలు ఇస్తూ విద్యార్థులకు న్యాయం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 1800 కోట్ల రూపాయల విడుదల చేయాల్సి ఉందన్నారు. ఇదే విషయమై నేరుగా సీఎంను కోరినా స్పందన లేదని ముఖ్యమంత్రి తీరుపై ధ్వజమెత్తారు. కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని గొప్పలు చెప్పడమే గాని ఆచరణలో అమలు కావడం లేదన్నారు. గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం వాటిలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఆరుబయటకెళ్లి నరకం అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. డిగ్రీలో చేరడానికి ఆన్‌లైన్‌లో నాల్గవ దశ దరఖాస్తు చేసుకున్నా ఇంత దాక విద్యార్థులను కళాశాలల్లో చేర్చుకోలేకపోతున్నారని తద్వారా ఎంతో మంది చదువులకు దూరమవుతున్నారన్నారు. ఈపాస్ కారణంగా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై తాము ఉద్యమం చేయబోతున్నామన్నారు. రాష్ట్ర కమిటీలో దీనిపై తమసంఘం ప్రధానంగా చర్చ జరపనుందని తెలిపారు. విద్యారంగ సమస్యలు తీర్చాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కొప్పుబాష ఉన్నారు.

ఖాళీగా ఉన్న పోస్టులను

తక్షణమే భర్తీ చేయాలి

● జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారనే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి
● రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కళ్యాణ్


మాట్లాడుతున్న కళ్యాణ్

యాచారం: వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మెన్, బీజేవైఎం జాతీయ ఉపాధ్యక్షులు కళ్యాణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఆయన యాచారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో చాలా పాఠశాలలు మూతపడ్డాయన్నారు. తద్వారా ఎంతో మంది పేదలు డబ్బులు పెట్టి ప్రైవేటు బడులలో చదవలేకపోతున్నారన్నారు. జూనియర్ లెక్చరర్, ప్రిన్సిపాల్ పోస్టులు, గురుకుల విద్యాలయాలలో ఉపాధ్యాయ పోస్టులు, జూనియర్ అసిస్టెంట్లు, డిప్యూటీ తహసీల్దారుపోస్టులు, గ్రూప్1, గ్రూప్2 పోస్టులతో పాటు నాల్గో తరగతి పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్ ద్వారా కాకుండా కేవలం జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారానే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగం రాదని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న యువకుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ ఘటనపై ఆందోళనకు దిగుతామన్నారు. మాయమాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో మాత్రం ఆయనకు ఆయనే సాటని కళ్యాణ్ ముఖ్యమంత్రిపై విరుచుకుపడ్డారు. నిరుద్యోగులకు మొండిచెయ్యి చూపిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేకపోయిందని గుర్తు చేశారు. కేవలం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వెయ్యి ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. క్యాంపస్‌లో విద్యార్థుల సమస్యలు ఎదుర్కుంటున్న సమస్యలను తీర్చకుండా కాలయాపన తగదన్నారు.

'అనుసంధానం' అంతంతమాత్రమే..



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలన్నిటినీ ప్రాథమిక పాఠశాలలోకి తరలించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. అంగన్‌వాడీల్లో చేరిన పిల్లలు అక్కడ నుంచి ప్రైవేట్ పాఠశాలలకు తరలి వెళ్లకుండా సర్కారు బడుల్లోనే చదువు కొనసాగించాలని భావించింది. చిన్నారులకు ఆటాపాటలతో ఆంగ్ల అక్షరాలు నేర్చుకునేలా అంగన్‌వాడీలకు శిక్షణనిచ్చారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే బడుల్లో పూర్వప్రాథమిక విద్యను అందించాలని జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. కానీ.. ఆశించిన స్థాయిలో ముందుకు సాగటం లేదు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలన్నిటిని ప్రాథమిక పాఠశాలల్లోకి తరలించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు 177 అంగన్‌వాడీ కేంద్రాలను మాత్రమే ప్రాథమిక పాఠశాలల్లోకి తరలించి చేతులు దులుపుకున్నారు. జిల్లాలో మొత్తం 1600 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. అందులో మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు 1380, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 220 ఉన్నాయి. దాదాపు 92,294 మంది చిన్నారులున్నారు. అందులో 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలు 20,435 ఉండగా ఇందులో 13,567 మంది మగ పిల్లలు, 20,435 మంది ఆడపిల్లలు ఉన్నారు. అలాగే ఏడు నెల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు సుమారు 64,859 ఉన్నారు. వీరిలో 33,034 మంది మగపిల్లలు, 31,825 ఆడపిల్లలు ఉన్నారు. ఏదేళ్లదాటిన పిల్లలు దాదాపు 14,430 ఉంటారు. వీరందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నిర్ణయించారు. బడులకు అంగన్‌వాడీ కేంద్రాలను అనుసంధానం చేసి చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందించాలన్న లక్ష్యం ముందుకు సాగటం లేదు. జిల్లాలో 1600 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా... అందులో ఇప్పటికే 435 కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగుతున్నాయి. కాగా ఇప్పటి వరకు 177 అంగన్‌వాడీ కేంద్రాలను మాత్రమే షిఫ్టు చేశారు. ఇంకా షిఫ్టుచేయాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు 988 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో గదుల కొరత కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలను అనుసంధానం చేయలేకపోతున్నట్లు తెలుస్తుంది. బడుల్లోనే అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగించాలంటే..? కొత్తగా అంగన్‌వాడీ భవనాలు అవసరం కానున్నాయి. ఈ సారి కొత్త భవనాలను మంజూరి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కొత్తగా అంగన్‌వాడీ భవన నిర్మాణాలు చేపడితే.. రానున్న విద్యాసంవత్సరంలో పూర్తి స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు బడుల్లోనే కొనసాగేందుకు అవకాశముంది.

'ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడానికి సీఎం కృషి'



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి

యాచారం: ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల టీఎస్ పీఆర్టీయూ సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌సీ బకాయిల చెల్లింపు, బదిలీలు, పదోన్నతుల కల్పనకు సీఎం అంగీకారం తెలిపారన్నారు. 4500 కోట్ల రూపాయల పీఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఇదే నిధులతో ప్రాజెక్టు కడితే వేలాది మంది రైతులు బాగుపడతారని గుర్తు చేశారు. బంగారు తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం సీఎం ఎంతో తపిస్తున్నారని అందులో సహకారమందించాల్సిన అవసరముందని జనార్దన్‌రెడ్డి అన్నారు. కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యనందించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి

వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలో పాఠశాలల సమస్యలు తీర్చడానికి తమ సంఘం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని జిల్లా టీఎస్‌పీఆర్టీయూ అధ్యక్షుడు బి.జగన్‌మోహన్ చెప్పారు. ఈ సమావేశంలో ఆ సంఘ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, యాచారం ఎంపీపీ రమావత్‌జ్యోతి, జెడ్పీటీసీ కె.రమేష్‌గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రామకృష్ణయాదవ్, సర్పంచ్ మల్లికార్జున్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకటరమణారెడ్డి, మండల టీఎస్‌పీఆర్టీయూ సంఘ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏమీమా పాల్గొన్నారు.

క్రీడలు తప్పనిసరి: స్వప్న శ్యామ్‌సుందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అని ఇంటర్నేషనల్ వాలీబాల్ ప్లేయర్ స్వప్నశ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నేషనల్ స్పోర్ట్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రీడల ఆవశ్యకత గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో ఈ వెంకటేశ్వరరావు, తెలంగాణ ఖోఖో సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు, జిల్లా హాకీ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి, కోచ్‌లు రవికుమార్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



జ్ఞాపికలందజేస్తున్న స్వప్నశ్యామ్‌సుందర్‌రెడ్డి

జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా రత్నకళ్యాణి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా ఆర్. రత్నకళ్యాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతక ముందు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా పని చేసిన మహ్మద్ ఖాసీం హైదరాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు తహసీల్దారుగా పని చేసిన రత్నకళ్యాణి పదోన్నతిపై జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను అర్హులైన మైనార్టీలకు అందజేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.


రత్నకళ్యాణి

'సీపీఎస్ రద్దుకు నేటి నుంచి నిరసన కార్యక్రమాలు'

ఆమనగల్లు: సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా టీఎన్‌జీవో కార్యదర్శి, ఆమనగల్లు తహసీల్దార్ లింగెట్టి రామ్మోహన్ తెలిపారు. బుధవారం బైక్ ర్యాలీలు, గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

'బీసీ రుణాలకు బడ్జెట్ విడుదల చేయాలి'

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): బీసీ కార్పొరేషన్ రుణాలకు వెంటనే బడ్జెట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు కలెక్టర్ ఎం. రఘునందన్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. 2014-15 సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలకు బడ్జెట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2015-16 సంవత్సరంలో ఎంతో మంది బీసీ లబ్ధిదారులకు రుణాలు మంజూరు కాలేదని తెలిపారు. ప్రతిరోజు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని వివరించారు. ఈ ఏడాదికి ఇవ్వాల్సిన బీసీ రుణాలకు సంబంధించిన నేటికి కార్యాచరణ తయారు కాలేదని చెప్పారు. ఇప్పటికే ఎస్సీ కార్పొరేషన్ రుణాలను షెడ్యూల్ ఖరారు చేసిందని తెలిపారు. సర్కార్ స్పందించి పెండింగ్‌లో ఉన్న బీసీ కార్పొరేషన్ రుణాలను విడుదల చేయాలని, అలాగే ఈ సారి రుణాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన వారిలో ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ్మయాదవ్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌జీ, కార్యదర్శి మల్లేష్‌యాదవ్, వీరయ్య, ఓబీసీ జిల్లా ఇంచార్జ్ అశోక్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు జంగయ్యగౌడ్, కార్యదర్శులు వినోద్‌కుమార్, నరేంద్రకుమార్, కృష్ణ ముదిరాజ్, సతీష్ యాదవ్ ఉన్నారు.


కలెక్టర్‌కు వినతి పత్రమిస్తున్న
బీజేపీ ఓబీసీ నాయకులు

నేడు కీసరకు ఎమ్మెల్యే రాక : టీఆర్ఎస్

కీసర: నేడు కీసరకు మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి విచ్చేయుచున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోర రవికాంత్, ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి వెంకట్‌రెడ్డిలు మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల కేంద్రం కీసరలోని లలిత ఫంక్షన్‌హాల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే రైతు కమిటీల ఎన్నికల కార్యక్రమానికి ఎమ్మెల్యే విచ్చేయుచున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోరా?

- వేలాడే తీగలతో పొంచి ఉన్న ప్రమాదం
- భయాందోళనలో మండల రైతన్నలు

ఘట్‌కేసర్: మండలంలో విద్యుత్ తీగలు యమపాశాలుగా వేలాడుతూ ఎప్పుడు ఎవరి ప్రాణాలను హరిస్తాయో తెలియని అయోమయ పరిస్థిలు నెలకొన్నాయి. ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాలలో అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు లేక రైతులు కర్రలను విద్యుత్ స్తంభాలుగా ఉపయోగిస్తున్నారు. దీంతో గాలి వీచీనా, వర్షం కురిసినా కర్రలు కిందపడి ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని అన్నదాతలు క్షణక్షణం బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత విధ్యుత్‌శాఖ అధికారులకు తెలియజేస్తే విద్యుత్ స్తంభాలు తెచ్చుకుంటే పనులు చేస్తామని చెప్పుతున్నారని రైతులు వాపోతున్నారు. మండల పరిధిలోని ఘణాపూర్, ఎన్‌ఎఫ్‌సినగర్, కొర్రెముల రెవెన్యూలలో పెద్ద ఎత్తున్న విద్యుత్ సమస్యలు రాజ్యమేలుతున్నాయి. వేలాడే విద్యుత్ తీగలకు తగిలి కొండాపూర్‌కి చెందిన ఒకే కుటుంబంలోని ఇద్దరు మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. గతంలో చౌదరిగూడ, ఏదులాబాద్‌లలో రైతులు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. ముఖ్యంగా ఘణాపూర్ పంచాయతీ పరిధిలో కొర్రెముల రోడ్డులో విద్యుత్ తీగలు పలు చోట్లా మనుషులు నడుకుంటు పోతే తలకు తగిలే ఎత్తులోనే ఉన్నాయి. తరుచూగా జరిగే గ్రామ సభలలో, రైతు సభలలో సమస్యల్ని వివరించినప్పటికీ అదిగో చేస్తాం, ఇదిగో చేస్తాం అంటు దాటవేస్తున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నదాతలు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కారించాలని కోరుతున్నారు.



చేతికి అందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను చూపుతున్న రైతు



కర్రే స్తంభం

చాలా ప్రమాదం పొంచి ఉంది



ఘణాపూర్ పంచాయతీలో వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ తీగలు అత్యంత ప్రమాదకరంగా మారాయి. రైతులు నడుచుకుంటూ వెళితే తీగలె తగిలి ప్రమాదానికి గురయ్యే విధంగా ఉన్నాయి. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదు.

-వేముల మహేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు

వర్షాకాలం కావడంతో ఇబ్బందులు ఎక్కువ



వర్షాలు పడుతున్న సమయంలో గాలివీస్తూ తీగలు వేలాడుతున్నాయి. ఒకదానికి ఒకటి తగిలి మంటల చెలరెగుతుంటాయి. దీంతో అటువైపు వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోని వెళ్లాల్సి వస్తుంది. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి వేలాడే తీగలకు మరమ్మతులు చేపట్టాలి.

-నానావత్ సురేష్ నాయక్, పంచాయతీ సభ్యుడు ఘణాపూర్

వృథాగా పోతున్న తాగునీరు..

- పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఘట్‌కేసర్: నీటి వృథాను అరికట్టాలంటూ ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. మండల పరిధిలోని ఘట్‌కేసర్-కరీంగూడ చిన్నచెరువు రోడ్డులో నెలల తరబడి తాగునీరు వృధాగా పోతున్న విషయాన్ని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ రాహుల్ నీరు లీకవుతున్న స్థలాన్ని పరిశీలించి ఆ నీరు నగరం నుంచి భువనగిరి మునిల్సిపాలిటికి వెళుతున్న కృష్ణానీటి పైపులైను పగిలి పోయి నీరు వృధాగా పోవడంతో పాటు రోడ్డు పాడైపోయిందని వివరించారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ అధికారులతో పాటు భువనగిరి మున్సిపల్ అధికారులకు తెలిపామన్నారు.

రాంపల్లి అక్రమ నిర్మాణాలపై
ఈవోపీఆర్‌డీ విచారణ



విచారణ చేస్తున్న ఈవోపీఆర్డీ యుగంధర్‌రెడ్డి

కీసర: మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, వెంచర్లు, అనుమతులు లేని పరిశ్రమలపై ఇటీవల గ్రామస్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండల ఈవోపీఆర్‌డీ యుగంధర్‌రెడ్డి మంగళవారం రాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యాలయంలోని బెటర్‌మెంట్ రశీధులు, తీర్మానాల కాపీలు, పరిశ్రమలకు ఇచ్చిన అనుమతులకు సంబంధించి పత్రాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. త్వరల్లో పూర్తి నివేధికను రూపోదించి ఉన్నత అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి,ఇంచార్జ్ కార్యదర్శి గౌడతమిలతో పాటు ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల
నిర్మాణానికి స్థల పరిశీలన

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని నారపల్లి గ్రామంలో జలమండలి(హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ) అధికారులు మంగళవారం ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. గ్రామంలోని గణేష్‌నగర్‌లో లక్షా 20 వేల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంక్, పంచాయతీ సమీపంలో 90 లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణంకు స్థల పరిశీలన చేశారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని జలమండలి అధికారులు తెలిపారు. సకాలంలో పనులు పూర్తి చేసి ట్యాంకును వినియోగంలోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు ఉమాపతి, స్థానిక సర్పంచ్ జాదవ శేషారావు, వార్డు సభ్యులు రామారావు, అశోక్‌గౌడ్, నాయకులు మందాడి నరేందర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న కల్వర్టును
పరిశీలించిన ఎమ్మెల్యే ప్రభాకర్

కాప్రా: డివిజన్‌లోని జనప్రియ టౌన్‌షిప్ సమీపంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టును మంగళవారం ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పరిశీలించారు. ఇక్కడి కల్వర్టుపై స్లాబ్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి డి.ఇందిరాగౌడ్, హైమావతి, నాగలక్ష్మీ, నిర్మల, అమర్‌నాథ్, బాలక్రిష్ణ రెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళాఉత్సవ్ పోటీలు : డీఈవో

కీసర రూరల్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, కేంద్రీయ పాఠశాలల విద్యార్థులకు కళాఉత్సవ్ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఉషారాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 9, 10, 11, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులకు డిసెంబర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంగీతం, నృత్యం, రంగస్థల నాటక దృశ్యకళల యందు విద్యార్థుల్లోని కళా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ జాతీయ స్థాయి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీలు రేపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్కాజ్‌గిరి(బాలురు)లో ఉదయం 10గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆయా మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించల్సిందిగా ఆ ప్రకటనలో తెలిపారు.

సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొనాలి

25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా మౌలాలి ప్రాబబుల్స్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు డీఈవో ఉషారాణి ఓ ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 10గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రభుత్వ, ప్రైవేట్, కేజీబీవి, ఏయిడెడ్ పాఠశాలల నుండి సైన్స్ టీచర్లు తప్పక హాజరు కావాలని ఆదేశించారు.

'మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలి'

ఘట్‌కేసర్ రూరల్: ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ సతీష్‌చంద్రా కోరారు. మండలంలోని నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం పది బెడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని అన్నారు. రోజు రోజుకు ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల సంఖ్య పెరుగుతుందని అందరికి మేరుగైన వైద్యం అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్అర్ ట్రస్టు చైర్మన్ ఏనుగు సుధర్శన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సుర్వీ రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ నాగులపల్లి రమేష్, నాయకులు పాండు, బద్దం కుమార్, షబ్బీర్‌ఖాన్, మందాడి నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అయోధ్య, ఇస్మాయిల్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో బెడ్‌లను పంపిణీ చేస్తున్న వైఎస్ఆర్ ట్రస్టు సభ్యులు

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి బీజేవైఎం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల పవన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నేషనల్ ఎస్సీ మోర్చా కార్యదర్శి, త్రిపుర స్టేట్ ఇన్‌చార్జి బంగారు శృతిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, కాలనీ వాసులు యాదగిరి, సత్యనారాయణ, రాములు, స్వామి, రాజేశ్వర్‌రెడ్డి, గంజి శ్రీనివాస్, నవీన్, కార్తీక్, పరశురాం, పాల్గొన్నారు.

-బోడుప్పల్



కాప్రా డివిజన్‌లోని వలువర్‌నగర్ చర్చిలో మంగళవారం జరిగిన వేలాంగని మాతోత్సవాలకు మేయర్ బొంతు రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, టీఆర్ఎస్ నాయకులు మహ్మాద్ బద్రుద్దీన్, పులి చేరాలు, గిల్‌బర్ట్, వంజరి ప్రవీణ్, కొండల్‌గౌడ్, పవన్ పాల్గొన్నారు.

-కాప్రా



ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాలంటే... అబ్దుల్ సలామ్, సీవో 9985410938 | అడ్వర్టైజ్‌మెంట్స్ (ప్రకటనల) కొరకు ఎం. రామ కృష్ణ 99854 10906 | మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తేవాలనుకుంటున్నారా! మోహన్ 9948989007

ముక్కుబడిగా.. వైద్య సేవలు



రోగులు లేక వెలవెలబోతున్న ఆమనగల్లు హోమియోపతి వైద్యశాల

- కాంపౌండర్‌తో కొనసాగుతున్న ఆమనగల్లు హోమియో వైద్యశాల
- పట్టించుకోని అధికారులు



వైద్య సేవలందిస్తున్న కాంపౌండర్ బ్రహ్మానందం

ఆమనగల్లు: పట్టణంలోని హోమియోపతి వైద్యశాల మొక్కుబడిగా పనిచేస్తోంది. ఆసుపత్రి బాగోగులు ఎవరు పట్టించుకోవడం లేదు. సమస్యల సుస్తితో ఆసుపత్రి పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యింది. నాలుగేళ్లుగా డాక్టర్ లేక ఆసుపత్రిపై రోగుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. క్రమంగా ప్రతి యేడు రోగుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఖాళీగా ఉన్న వైద్యుడి పోస్టు భర్తీ విషయంలో ఎవరు చొరవ తీసుకోవడం లేదు. ఆయుష్ అధికారులు కూడ ఆసుపత్రిని సందర్శించక సమస్యలు పట్టించుకోక ఆసుపత్రి ఉన్న ప్రయోజనం లేకుండా పోతోంది. గత మూడు దశాబ్దాల క్రితం ఆమనగల్లు పట్టణంలో హోమియోపతి వైద్యశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఆసుపత్రికి రోగుల తాకిడి అధికంగా ఉండేది. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు కలిపి ఒకే హోమియోపతి వైద్యశాల ఆమనగల్లులో ఉంది. అద్దె భవనంలో ఉన్న ఆసుపత్రిని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోకి మార్చారు. సొంత భవనం లేని ఆసుపత్రికి ఐదేళ్ల క్రితం రూ.10 లక్షలు వెచ్చించి భవనాన్ని నిర్మించారు. కాగా 2003 మే15న ఆసుపత్రిలో పనిచేసే డా.శంకరయ్యను జడ్చర్లకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నేటికి ఎవరిని నియమించలేదు. ఆసుపత్రికి కాంపౌండర్ బ్రహ్మనందమే ఆసుపత్రికి ప్రస్తుతం పెద్దదిక్కుగా మారాడు. హోమియేపతి వైద్యశాలలో ఒకే ఒక్క రెగ్యులర్ పోస్టు ఉంది. పార్ట్ టైమ్ స్వీపర్ మరొకరు కొనసాగుతున్నారు. డాక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో కాంపౌండరే నాలుగేళ్లుగా వచ్చిన రోగులకు తన పరిధికి లోబడి సేవలందిస్తున్నాడు. డాక్టర్ లేని కారణంగా రోగుల సంఖ్య కూడ పూర్తిగా పడిపోయింది. ప్రస్తుతం రోజుకు 10, 12 మంది వస్తున్నట్లు రికార్డులు చూపుతున్నాయి. డాక్టర్ పోస్టు భర్తీ గురించి పలుమార్లు మండల సమావేశాల్లో కూడ ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యను ప్రస్తావించిన నేటికి స్పందన లేదు. డాక్టర్ పోస్టుల భర్తీ లేక ఆమనగల్లు ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టు భర్తీ చేయడం లేదని తెలిసింది. కొన్ని సందర్భాల్లో కాంపౌండర్ సెలవు పెడితే ఆసుపత్రి మూసేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులు, అదికారులు చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టు భర్తీ చేసి వైద్య సేవలు మెరుగు పరచాలని స్థానికులు కోరుతున్నారు.

డాక్టర్ పోస్టు భర్తీ చేయాలి..

పత్యనాయక్, ఎంపీటీసీ, ఆమనగల్లు



నాలుగేళ్లుగా వైద్యుడి పోస్టు ఖాళీగా ఉంది. దీంతో దీర్ఘకాళిక రోగులు వైద్య సేవలందక ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీగా ఉన్న వైద్యుడు పోస్టు భర్తీ విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. నాలుగు మండలాలకు కూడ లిగా ఉన్న హోమియో పతి వైద్యశాల స్థాయిని కూడ పెంచి అందుకనుగుణంగా డాక్టర్లను, సిబ్బందిని నియమించాలి.

రేపే.. ఆఖరు



- రేపటితో ముగియనున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం గడువు
- ఆన్‌లైన్‌లో సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం
- ఎంపికైతే రూ.10లక్షలతో అత్యాధునిక ప్రయోగశాల ఏర్పాటు



వికారాబాద్ (ఫీచర్స్): ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక పరికరాలతో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అటల్ టింకరింగ్ ల్యాబ్(ఏటీఎల్) పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి దరఖాస్తుల సమర్పణకు గడువు గురువారంతో ముగియనుంది. ఈ పథకం కింద ఎంపికయ్యే పాఠశాలల్లో రూ.10 లక్షల ఖర్చుతో అత్యాధునిక ప్రయోగశాలను ఏర్పాటు చేస్తారు. దరఖాస్తు చేసుకున్న పాఠశాలలను సంబంధిత అధికారులు 3 దశల్లో పరిశీలన నిర్వహించిన అనంతరం ఎంపిక చేస్తారు.

దరఖాస్తు విధానం..

ఈ పథకం కింద ప్రయోగశాలల ఏర్పాటుకు ఆసక్తి గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ముందుగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఐటీఐ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయాలి. అందులో అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలతో పాటుగా పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. కింది భాగంలో ఎరుపు రంగులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ అని సూచిస్తూ అక్షరాలు ఉంటాయి. వాటి మీద క్లిక్ చేస్తే దరఖాస్తు ఫారం కనిపిస్తుంది. అందులో అడిగిన వివరాలను క్రమ పద్ధతిలో నమోదు చేయాలి.

ఎంపిక విధానం..

ఆన్‌లైన్ అందిన దరఖాస్తులను సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు మొదటిదశలో పరిశీలన చేస్తారు. ప్రభుత్వం కోరినట్లుగా పూర్తి వివరాలు పొందుపరచి బడి ఉండి, పాఠశాలలో ల్యాబ్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజులలోపు కేంద్రం ప్రత్యేకంగా నియమించిన పరిశీలనా బృందం పాఠశాలను సందర్శిస్తుంది. అనంతరం 20 రోజుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నీతి అయోగ్ అధికారులు మరోమారు పాఠశాల స్థితిగతులను పరిశీలిస్తారు. ఇలా పలు దఫాలుగా జరిపిన పరిశీలన అనంతరం పాఠశాలల ఎంపికను పూర్తి చేస్తారు.

రూ.10లక్షలతో ప్రయోగశాల

కేంద్ర ప్రభుత్వం సూచించిన నిబంధనలన్నీ ఉన్న పాఠశాలను అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం కింద ఎంపిక చేస్తారు. ఆ పాఠశాలలో రూ.10 లక్షల ఖర్చుతో అత్యాధునిక ప్రయోగశాలను ఏర్పాటు చేస్తారు. 6-10 తరగతుల వరకు విజ్ఞాన శాస్త్ర అధ్యయనానికి అవసరమైన అన్ని వసతులను, పరికరాలను కల్పిస్తారు. సువిశాల ప్రయోగ శాల ఏర్పాటుతో పాటు సంబంధిత ప్రయోగ సామాగ్రి, రసాయనాలు, ముడిసరుకులు అందుబాటులో ఉంచుతారు. దీంతో విద్యార్థులు ప్రయోగాత్మక పద్ధతుల్లో విద్యను అభ్యసించడం ద్వారా శాస్త్రీయ సంగతులను, వాటిపై పట్టును పెంపొందించుకునే వీలు కలుగుతుంది.

కారోబార్లకు గుర్తింపేదీ.?

- ఏళ్లుగా పనిచేస్తున్నా.. గుర్తించని ప్రభుత్వం
- చాలీచాలనీ జీతాలతో దుర్భర జీవితం గడుపుతున్న వైనం
- గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర...
- వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకోలు



కీసర: గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించేది కారోబార్లే.. గ్రామంలో ప్రభుత్వాదాయానికి గండిపడకుండా గ్రామంలో నిరంతరం పర్యవేక్షిస్తూ, గ్రామాభివృద్ధికి సైనికుల్లా పని చేసేవారు కారుబార్లు. ప్రభుత్వాలు ప్రజల కోరకు ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టిన మొదట ఉన్నత అధికారులు సంప్రదించాల్సింది అంటే అర్థం చేసుకోవచ్చు గ్రామపంచాయతీ కార్యాలయంలో వారి పాత్రేంటో. మనిషి పుట్టినా, చనిపొయినా విషయాన్ని ధృవికరించి పంచాయతీ కార్యదర్శికి తెలియజేసేది వారే. కాగా గ్రామాభివృద్ధికి వెట్టి చాకిరీ చేస్తున్న ప్రభుత్వాలు తమ కష్టాలను గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలనీ వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నా.. ప్రభుత్వాలు కనుకరించి వేతనాలు పెంచడం సరికాదు కదా.. ఉన్న జీతాలను కూడా సక్రమంగా ఇవ్వడం లేదని సిబ్బంది వాపోతున్నారు. కాగా జిల్లాల్లో 77 గ్రామ పంచాయతీలు ఉండగా, అందుల్లో 42 మంది పంచాయతీ కార్యదర్శులు మిగతా గ్రామాలకు ఇన్‌చార్జిలున్నారు. కాగా ఇంచార్జ్‌గా ఉన్న గ్రామాలల్లో మొత్తం గ్రామపంచాయతీ కార్యాలాపాలు, ప్రభుత్వ పథకాల అమలు ఇలా ప్రతి ఒక పనిని చేస్తూ పెనుభారంతో విధులు నిర్వహిస్తున్నారు. పని ఒత్తిడి వల్ల కొంతమంది కారోబార్లు ఆనారోగ్యాల భారిన పడుతుంటే, మరికొంత మంది ఉన్నత అధికారుల చేత మాటలు పడుతున్నారు. హరితహారంలో మూడో విడతలో భాగంగా జిల్లా ఉన్నతాధికారి కీసర మండలంలోని ఓ గ్రామంలో పర్యటించారు. పర్యటించిన సమయంతో ఆ గ్రామంలో హరితహారం పథకం ముందుకు పడకుండా సరైనా రీతిలో గుంతలు తీయకుండా, ఎరువు, కట్టెలు లేకపోవడం, గ్రామంలో పారిశుధ్యం లోపించడం వంటి పనులల్లో నిర్లక్ష్యం వహించడంతో ఉన్నత అధికారి పంచాయతీ అధికారిని నిలదీశాడు. దీంతో కార్యదర్శి నేను ఇన్‌చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నానని, పూర్తి బాధ్యత పంచాయతీ కారోబార్లదేనని అనడంతో ఆ ఉన్నతాధికారి సదరు కారోబార్‌పై నిప్పులు చెరిగాడు.దీంతో చేసేదేమీ లేక మండల, గ్రామస్థాయి అధికారులు ఆడిన ఆటలో బలిపశువయ్యాడు. ఇలా అనేక కార్యక్రమాలల్లో అధికారులు ఎలాంటి తప్పులు చేసిన చివరకు చివాట్లు పడేది మాత్రం బిల్ కలెక్టర్లేనని, అధికారులు మమల్ని బిల్‌కలెక్టర్లుగా కాకుండా కనీసం మనషులుగా కూడా చూడటం లేదని కారోబార్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలుకు ఉదయం అరుగంటలకే విధుల్లో మునిగిపోవాల్సి వస్తుందని, కుటుంబ అలనపాలనకు దూరంగా ఉంటూ జైలు జీవితం గడుపుతున్నామని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి కారోబార్లను పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

రెగ్యులరైజ్ చేయాలి..

రమేష్, కారోబార్



గత 20 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. చాలీచాలనీ వేతనాలతో కుటుంబ పోషణ పెనుభారంగా మారింది. స్వరాష్ట్రంలోనైనా ప్రభుత్వం మమల్ని గుర్తించి ఉద్యోగాలను రెగ్యూలరైజ్ చేస్తారని ఎదురుచూస్తున్నాం.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో..

జాగృతి కవితాంజలి కవి సమ్మేళనం

తాండూరు: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 31న తాండూరులో జాగృతి కవితాంజలి కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు జాగృతి జిల్లా బాధ్యులు రామకృష్ణరాజు తెలిపారు. ఆగస్టు 2 నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు వికారాబాద్ జిల్లా కవులతో కవి సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఊరు, బాల్యం, జీవన విధానం, వృత్తులు, భాషా, సంస్కృతి, కళలు, ప్రకృతి వాటిపై కవితాంశం ఉంటుందని పేర్కొన్నారు. కవులు తమ కవితలు మూడు నిమిషాల కంటే ఎక్కువ చదవరాదని, కవి ఒక పేజీకి మించరాదని, ప్రక్రియ వచన కవిత, గేయ పద్యం ఏదైనా చదవచ్చని తెలిపారు. కవులు కవితాశుద్ధప్రతిని సమర్పించాలని, కవిత ఉన్న పేజీపై చిరునామా, పాస్‌ఫొటో సైజ్ ఫొటో, కవులు అధికసంఖ్యలో పాల్గొ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. పాల్గొన్న కవులందరికీ ప్రశంసాపత్రాలతో పాటు శాలువాలతో సన్మానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధానకార్యదర్శి అమ్మంగి వేణు గోపాల్, నవీన్‌చారి పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కవితా సమ్మేళనంలో పాల్గొనదలచిన కవులు, వేధావులు 9440842663 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.



నీలి విప్లవానికి..

వరుణ గండం

- ఆశలన్నీ వరుణుడిపైనే
- నీరు లేక వెలవెలబోతున్న చెరువులు, కుంటలు
- ఈ ఏడాది 94.68 లక్షల చేప పిల్లలు వదిలేలా కార్యాచరణ
- గత ఏడాది కంటే మూడు రెట్ల లక్ష్యం నిర్దేశించుకున్న మత్స్య శాఖ
- 10 ప్రాజెక్టులు సహా 92 శాఖాపరమైన చెరువులు 600లకు పైగా గ్రామ పంచాయతీ చెరువుల్లో పెంపకానికి నిర్ణయం
- ప్రస్తుతం ఒక్క కోట్‌పల్లి ప్రాజెక్టులోనే నీరు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్): చేప పిల్లల పంపిణీకి పెద్ద కష్టం వచ్చింది.. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి చేపల పెంపకానికి అనువుగా నీరు చేరుకోకపోవడంతో చేప పిల్లల పంపిణీకి ఇబ్బందికరంగా పరిణమించింది. వరుణుడు కరుణించకపోవడంతో జిల్లాలోని సాగునీటి వనరులు, చెరువులు, కుంటలు నీరు లేక వెలవెలబోతున్నాయి. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా జిల్లాలో సరిపడా వర్షాలు కురియక ఆశించిన స్థాయి లో నీరు చేరుకోలేదు. కురిసిన వర్షాలతో కొన్ని చెరువులు, కుంటల్లో మాత్రమే కొంత మేరకు మాత్రమే నీరు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత చేప పిల్ల ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రభుత్వం ప్రారంభిస్తోంది. సింగూర్ ప్రాజెక్టులో చేప పిల్లలను వదిలి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే జిల్లాలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. నీటి వనరుల్లోకి చేప పిల్లల వదలాలంటే నీటి నిలువ సామర్థ్యంలో కనీసం 33 శాతమైనా నీరు ఉండాలి. జిల్లాలో ఒక్క కోట్‌పల్లి ప్రాజెక్టు మినహా మిగతా ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో కూడా చేప పిల్లలు వదలలేని పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో చేపల పెంపకానికి ప్రస్తుతం కోట్‌పల్లి ప్రాజెక్టు ఒక్కటే సిద్ధంగా ఉంది. భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువుల్లోకి నీరు చేరితే గానీ చేప పిల్లలు వదలలేని పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో మత్స్య శాఖ పరిధిలో కోట్‌పల్లి, లక్నాపూర్, నంది వాగు, సర్పన్‌పల్లి, కొంశెట్‌పల్లి, అల్లాపూర్, జుంటుపల్లి, చిన్నవాగు, కక్రవేణి, శ్రీ రాముల వారి ప్రాజెక్టులతో పాటు మొత్తం 92 చెరువులు ఉన్నాయి. అంతే కాకుండా 600లకు పైగా గ్రామ పంచాయతీ చెరువులను చేపల పెంపకానికి గుర్తించారు. జిల్లాలో 93 మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి. ఈ ఏడాది జిల్లా పరిధిలోని నీటి వనరుల్లో 94.68 లక్షల చేప పిల్లలను ఉచితంగా వదిలే విధంగా జిల్లా మత్స్య శాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. గత ఏడాది జిల్లాలో 30 లక్షల చేప పిల్లలను వదలగా, 1700 టన్నుల చేప పిల్లలు ఉత్పత్తి అయ్యాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మూడు రెట్ల సంఖ్యలో చేప పిల్లలను వదలాలని జిల్లా మత్స్య శాఖ నిర్ణయించగా, చేప పిల్లలను వదలడానికి అవకాశం లేకుండా నీరు లేక వనరులు వెలవెలబోతున్నాయి. భారీ వర్షాలు కురియకపోతే చెరువులు, కుంటల్లో చేప పిల్లలు వదలలేని పరిస్థితి ఏర్పడుతుంది. వరుణుడు కరుణించి భారీ వర్షాలు కురి పించాలని అధికారులు ఎదురు చూస్తున్నారు. వారం రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని

వాతావరణ శాఖ చేసిన ప్రకటనతో మత్స్య శాఖ అధికారులు వరుణుడి కటాక్షం కోసం గంపెడాశతో ఎదురు చూస్తున్నా రు. చెరువుల్లోకి నీరు చేరిన తరువాతనే జిల్లాలో చేపలను చెరువులు, కుంటల్లోకి చేప పిల్లలను వదిలే కార్యక్రమం చేపట్టాలని జిల్లా మత్స్య శాఖ నిర్ణయించింది. పరిస్థితులు ఇదే విధంగా కొనసాగితే మాత్రం లక్ష్యం మేరకు చేప పిల్లలు వదలడం కష్ట సాధ్యమనేది స్పష్టమవుతోంది.

వచ్చే నెలలోనే చేప పిల్లల పంపిణీ

జిల్లాలో మత్స్య శాఖ పరిధిలో 10 ప్రాజెక్టులతో మొత్తం 92 సాగునీటి వనరులు, 600లకు పైగా గ్రామ పంచాయతీల చెరువులు ఉన్నాయి. ఈ ఏడాదిలో 94.68 లక్షల చేప పిల్లలను వదలాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.87 లక్షల వరకు వెచ్చిస్తున్నారు. ప్రాజెక్టుల్లో కట్ల, రోగు, బ్రిగాల రకాల చేప పిల్లలను వదిలేందుకు జిల్లా మత్స్య శాఖ సిద్ధం చేసింది. ప్రస్తుతం చేప పిల్లల పెంపకానికి అనువుగా ప్రాజెక్టులు, చెరువుల్లో నీరు లేని కారణంగా సెప్టెంబర్ నెలలో చేప పిల్లలను వదిలే కార్యక్రమం చేపట్టాలని జిల్లా మత్స్య శాఖ నిర్ణయించింది. వచ్చే నెలలోగా భారీ వర్షాలు కురిసి చెరువులు, ప్రాజెక్టుల్లోకి సమృద్ధిగా నీరు చేరితే చేప పిల్లలను వదిలే కార్యక్రమం సజావుగా కొనసాగనుంది. ఆశించిన స్థాయిలో వర్షాలు కురియకపోతే మాత్రం ఈ ఏడాది చేపల పెంపకానికి పెద్ద కష్టం వచ్చినట్లే..

వెలవెలబోతున్న సాగునీటి వనరులు

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు కురిసాయి. ఓ మోస్తరు వర్షాలు కురియడంతో చెరువులు, కుంటల్లోకి నీరు రాలేదు. జూన్‌లో మురిపించిన వర్షాలు... జూలై, ఆగస్టు నెలల్లో మాత్రం మరిపించాయి. జూన్‌లో సరాసరి సాధారణ సరాసరి వర్షపాతం 108.3 ఎంఎం కాగా, 178.3 ఎంఎం మేరకు నమోదైంది. 65% ఎక్కువ వర్షపాతం నమోదైంది. కాగా, జూలై నెల సరాసరి వర్షపాతం 203.8 ఎంఎం ఉండగా, ఆ నెలలో కేవలం 97.5 ఎంఎం మేరకు వర్షపాతం నమోదైంది. ఆగస్టు నెల సాధారణ సరాసరి వర్షపాతం 170.1 ఎంఎం నమోదు కావాల్సి ఉండగా, ఈనెల 29వ తేదీ వరకు 126.4 ఎంఎం మేరకు వర్షపాతం నమోదైంది. జూలై నెలలో సాధారణ వర్షపాతం కంటే 52 శాతం, ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 26 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది.

నర్సరీల్లో కూరగాయల నారు



చేవెళ్ల రూరల్: చేవెళ్ల మండలంలో వాణిజ్య పంటలతో పాటు రైతులు కూరగాయల పంటలు పండిస్తారు. మరికొందరైతే కేవలం కూరగాయల పంటలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఖరీఫ్‌లో మండలంలో రైతులు సాధారణంగా పత్తి, కంది, మొక్కజొన్న పంటల తర్వాత తప్పని సరిగా టమాట, వంగ, మిర్చి, క్యాబేజి తదితర కూరగాయల పంటలపై ఆధారపడ్డారు. దీంతో టమాట సాగులో మండల ప్రసిద్ధిగాంచింది. అయితే టమాట పండించాడానికి ముందు భూమిని సిద్ధం చేశాక నాణ్యమైన టమాట విత్తనాలు కొనుగోలు చేసి వారి వారి చేలలోనే నారుమడికట్టి నారువేసి నారు మొలకెత్తాక తగిన సమయం చూసి విత్తుకుంటారు. అయితే ప్రస్తుతం దాదాపు రైతులు ఈ పద్ధతికి స్వస్తి చెబుతున్నారు. కారణం కొత్తగా వెలసిన కూరగాయల నారు అందించే నర్సరీలు వీటి ద్వారా రైతుల అవసరాలు తీర్చుకుంటున్నారు.

నర్సరీతో ఉపాధి.. రైతులకు ఊరట

హైదరాబాద్ నగరానికి చేవెళ్ల నియెజకవర్గం కూతవేటు దూరంలో ఉండటంతో చాలా మంది రైతులు కూరగాయల పంటలను సాగు చేసి నగరంలోని మార్కెట్‌కు తరలిస్తుంటారు. అయితే మండల కేంద్రాల్లో వెజిటెబుల్ నర్సరీని ఏర్పాటు చేసుకోని కూరగాయల నారును రైతులకు అందుబాటులో ఉంచుతున్నారు. వివిధ కారణాలతో నారును సకాలంలో సరైన పద్ధతిలో వేసుకోలేని రైతులకు తాము కోరుకున్న రకం నారు దొరుకుతుండడంతో మండల రైతులే కాకుండా వివిధ గ్రామాల రైతులు సైతం నర్సరీల్లోని నారును కొనుగోలు చేసి అనుకూల సమయంలో నాటుకుంటున్నారు.

నర్సరీల్లో నారు ఇలా..

ఇక్కడ ఏర్పాటు చేసిన నర్సరీల్లో మిరప, టమాట, క్యాబేజీ, కాలీఫ్లవర్, వంకాయ తదితర కూరగాయలతో పాటు రైతుల కోరిక మేరకు పూల మొక్కల నారును సైతం ఆర్డరుపై అందిస్తున్నారు. గ్రామంతో పాటు సమీప మండలాల్లో కూరగాయల సాగు ఉండడంతో ఇక్కడ నారు నర్సరీని ఏర్పాటు చేశారు. దీని ద్వారా పలువురు ఉపాధి పొందుతున్నారు. ఏడాది పొడువునా రైతులకు కావాల్సిన నారును అందుబాటులో ఉంచుతున్నారు.

సౌకర్యంగా ఉంది



మేము నారు వేసుకోవాలంటే మడి కట్టి విత్తనాలు విత్తుకోవాలి. వాతావరణం సహకరించక పోతే విత్తనాలు ఎరువులు, చేసిన కష్టంతో పాటు సమయం వృథా అవుతుంది. మేము వేసినా నారుకు తెగుళ్ల బెడద సైతం ఎక్కువ అందుకే నర్సరీ నారుపై ఆధార పడాల్సి వస్తోంది. కావాల్సిన సీడ్ విత్తనాల నారు అందిస్తున్నారు. దీంతో నాటే రోజే నారు తెచ్చుకోని నాట్లు వేసుకుంటున్నాం.

- జాఫర్, ఉప సర్పంచ్, మల్కాపూర్

భూసార పరీక్షలు చేసుకోవాలి

- రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి
- కాలనుగుణంగా వ్యవసాయ మెలకువలు పాటించాలి
- వ్యవసాయ శాస్త్రవేత్తల వెల్లడి..

వికారాబాద్ అర్బన్: రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు విద్యాశేఖర్, శ్రీకృష్ణ, సుధీర్‌లు తెలిపారు. రైతులకు వ్యవసాయంపై సూచనలు అందజేసేందుకు మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనంలో సంకల్పంతో సిద్ధి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎప్పటి కప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలతో వ్యవసాయం చేయాలన్నారు. కాలానుగుణంగా అనేక రకాల చీడపీడలతో పంటలు పాడయ్యే ప్రమాదం ఉందని, వీటి నివారణకు అవసరమైన క్రిమి సంహారక మందును వ్యవసాయాధికారుల సూచనల మేరకు పిచికారి చేయాలని వారు సూచించారు. మనం పిచికారి చేసే క్రిమి సంహారక మందు సైతం కాలను గుణంగా ఏ సమయంలో వాడాలో తెలుసుకోవాలని అన్నారు. వర్షం పడిన వెంటనే ఎట్టి పరిస్థితిలోనూ క్రిమి సంహారక మందులు పిచికారి చేయకూడదని, అదే విధంగా పిచికారి చేసిన వెంటనే వర్షం పడితే మనం పిచికారి చేసిన మందుకు ప్రయోజనం ఉండదన్నారు. మంచు పడే సమయంలో కూడా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటలోపు క్రిమిసంహారక మందును పంటపై పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఎంపీపీ భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి మాట్లా డుతూ, దేశానికి అన్నం పెట్టేది రైతు అని, అలాంటి రైతులు నష్టాలు ఎదురై ఆత్మహత్యలు చేసుకోవాల్సి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సామల భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి

వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ప్రకృతి వైపరీత్యాలతో, మరోవైపు దళారుల చేతిలో రైతులు నిత్యం నష్టపోతున్నారని వాపోయారు. రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు చే యించుకుని, తమ పొలానికి సరిపోయే పంటలను వేసుకోవాలని ఆమె సూచించారు. ఏ కాలంలో ఏ పంటలను వేయాలో అధికారులను అడిగి తెలుసు కోవాలన్నారు. వర్షాలు కురియక ఇప్పటికే రైతులు మొక్కజొన్న పంటను నష్టపోయా రన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత రైతులు అడవి పందులతో ఇబ్బందులు పడుతు న్నారని ఆమె చెప్పారు. అడవి పందులను రైతులు చంపితే వారికి జరిమానాలు విధిస్తు న్నారని, అవే పందులు పంట నష్టం చేస్తే మాత్రం రైతులకు ఎలాంటి పరిహారం అందజేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, ఏడీఏలు దివ్యజ్యోతి, విన్సెంట్ వినయ్‌కుమార్, ఏవో ప్రసన్నలక్ష్మి, జిల్లాలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తెలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ధాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
వివరణ: ఎల్లోరా మినహా మిగిలినవన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) ఋగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: ఎ
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: ఎ
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: సి
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: డి
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: సి
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: డి
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతోవన్ డి) పారడే
సమాధానం: సి
వివరణ: బీతోవన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: డి
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: బి
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలీ బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: డి
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: సి
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: బి
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: బి
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: ఎ
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. **భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?**
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్
2. **భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?**
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి
3. **భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?**
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
4. **భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?**
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి
5. **భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?**
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ
6. **కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?**
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ
7. **భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?**
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ
8. **రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?**
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ
9. **రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా
10. **రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ
11. **భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?**
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్
12. **రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
13. **రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?**
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు
14. **రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?**
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి
15. **రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?**
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
16. **షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?**
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి
17. **పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?**
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు
18. **రాష్ట్రపతి పదవీకాలం?**
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు
19. **రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?**
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. **రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?**
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ
21. **లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనపుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?**
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు
22. **రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?**
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ
23. **1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?**
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు
24. **రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?**
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ
25. **రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?**
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత
26. **రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?**
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. **రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?**
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం
28. **మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా
29. **రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?**
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ
30. **ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?**
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్
5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4
31. **ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?**
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ
32. **80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?**
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది
33. **ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?**
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) బైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు
34. **భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?**
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ
35. **తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?**
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్
36. **భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?**
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ
37. **భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్
38. **భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?**
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ
39. **ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?**
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి
40. **భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?**
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్
41. **సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?**
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి
42. **ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?**
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్
43. **రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?**
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్
44. **ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?**
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17
45. **రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?**
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్
46. **ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?**
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా
47. **జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?**
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా
48. **రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?**
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు
49. **ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?**
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
50. **భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'


- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'


- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



దారి కనుక్కోండి



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : జాతీయం
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

టంగ్ ట్విస్టర్స్


1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో
డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?
రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



పదాలు గుర్తించండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్


1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీతఅవి ▶ ....
4. నంవమార్త ▶ ....

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



